


14వ పేజీలో..

## కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు ఎగుమతి చేయాలి

**కలెక్టర్ ఎం.హనుమంతరావు**

భువనగిరి, మే 27 ప్రభాతవార్త : కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తరలింపునకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ఎం.హనుమంతరావు సంబంధిత


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 28, మే 2025 | 16 పేజీలు




# సాగుకు.. సమాయత్తం

**వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతన్న**

- ముందే పలకరించిన తొలకరి
- రోహిణి కార్తెలో వర్షాల రాక
- ఒక్కసారిగా చల్లబడ్డ వాతావరణం
- సాగు అంచనా సిద్ధం చేసిన అధికారులు
- నకిలీ విత్తనాలపై అధికారుల నిఘా
- సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచిన అధికారులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట): రోహిణి కార్తె ఈ నెల 25న ప్రవేశించింది. జూన్ 7 తో రోహిణి కార్తె ముగుస్తుంది. జూన్ 8 న మృగశిర కార్తె ప్రవేశిస్తుంది. మృగశిర కార్తె ప్రవేశంతో ఋతుపవనాలు ప్రవేశించి వర్షాలు కురిసివాతావరణం చల్లబడుతుంది. 15 రోజులు రోహిణి కార్తె లో రోళ్ళు పగిలే ఎండలు ఉంటాయి. ఎండలకు తట్టుకోలేక ప్రజలు గృహాలకే పరిమితం అవుతారు. ఈసారి రోహిణి కార్తె ప్రవేశించిన మరుసటి రోజే రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఈనెల 26న నైరుతి రుతుపవనాలు ప్రవేశించి ముందుగానే తొలకరి పలకరించింది. వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రాష్ట్రంలోని పలు జిల్లాలలో వర్షాలు కురుస్తుండడంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఈ ఏడాది వర్షాలు అధికంగానే ఉంటాయని భావిస్తున్నారు. ఈ క్రమంలో సకాలంలో వ్యవసాయ పనులు ప్రారంభించి అదునులో వరి నాట్లు వేసేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు.

2 లో..

# పేదలకు చుట్టం.. భూ భారతి చట్టం



- ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్లు కీలక పాత్ర వహించాలి
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు టోకెన్ల ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పిడి యాక్ట్
- ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్ర మాల అమలులో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్

2 లో..

- రెండేళ్లుగా ఊసే లేని బెనిఫిట్స్ హామీలు
- కాంగ్రెస్ సర్కార్ కరుణించేనా..
- ఆయాకు రూ.లక్ష, టీచర్‌కు రూ.2 లక్షలు అందించేనా
- రిటైర్డ్‌మెంట్స్ ఇచ్చారు... బెనిఫిట్స్ మరిచారు..
- చనిపోయినా అందని రిటైర్‌మెంట్ బెనిఫిట్స్





2 లో..

# రిటైర్మెంట్.. నో బెనిఫిట్స్

**కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న బాధితులు**

ప్రభాతవార్త – భువనగిరి దశాబ్దాల తరబడి శ్రమను దారపోసి సమగ్ర శిశు సంరక్షణ అభివృద్ధి పథకం ప్రాజెక్టు కింద విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన ఐసిడిఎస్ ఆయాలకు, టీచర్లకు రిటైర్డ్ బెనిఫిట్స్ అడ్రస్ లేకుండా పోయాయి. పదవీ విరమణ పొందిన టీచర్లకు రూ.లక్ష, ఆయాలకు రూ.50 వేల బెనిఫిట్స్ ఇస్తామన్న సర్కార్ హామీ అటకెక్కింది. ఇదిలా ఉండగా అంగన్‌వాడి కేంద్రాల్లో

## వానాకాలం సాగుకు సమాయత్తం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా దుక్కులు దున్నటం రైతులు ప్రారంభించారు. వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువుల కొరతలు పడకుండా జాగ్రత్త పడుతున్నారు. నకిలీ విత్తనాలపై గట్టి నిఘా ఉంచారు. పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా నియంత్రించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా పెంచారు. ఈ సంవత్సరం సాధారణం కంటే 10 శాతం అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా దీంతో రెండు పంటలు పుష్కలంగా పండించుకోవచ్చని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోకి ఋతుపవనాలు ప్రవేశించిన మరుసటిరోజే అల్పపీడనము ఏర్పడడంతో భారీ వర్షాలు పడవచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో రానున్న ఇప్పుడు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురవచ్చని మరికొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దీంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించి దుక్కులు దున్నుతున్నారు. విత్తనాల కొనుగోలులో రైతులు నిమగ్నమయ్యారు. వరి తో పాటు మెట్ట పంటలు సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. సూర్యాపేట జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు పంటల సాగు ఎన్ని ఎకరాలలో చేయనున్నారు అంచనాలు రూపొందించారు. జిల్లాలో ఈ వానాకాలం 6.17 లక్షల ఎకరాలలో వివిధ పంటలు సాగు చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. సాగర్ ఎడమ కాలువ కింద వ్యవసాయ బోర్లు బావుల కింద రైతులు ఎక్కువ మొత్తంలో వరి సాగు చేయనున్నారు. జీలుగ విత్తనాలను కూడా చల్లారు. ఏపుగా పెరగగానే భూమిలో కలియ దున్ననున్నారు. ఈ వానాకాలం సూర్యాపేట జిల్లాలో వరి 4,85,1 25 ఎకరాలలో సాగు చేసే లక్ష యంగా అధికారులు అంచనా వేశారు. పత్తి 91 వేల తరాలలో మొక్కజొన్న 45 ఎకరాలలో కంది 2650 ఎకరాలలో పెసర 2,700 ఎకరాలలో సాగు చేయనున్నారు. వేరుశనగ 400 ఎకరాలలో చెరకు 60 ఎకరాలలో మిర్చి 15,150 ఎకరాలలో ఆయిల్ ఫామ్ 4000 ఎకరాలలో ఇతర పంటలు 150 ఎకరాలలో పండ్లు కూరగాయలు 16,200 ఎకరాలలో మొత్తంగా 6,17,480 ఎకరాలలో పంటలు సూర్యాపేట జిల్లాలో సాగు చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా రూపొందించారు. అదేవిధంగా యూరియా జిల్లాకు 60,731 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా 15,680 మెట్రిక్ టన్నులు నిల్వ ఉంది. డి ఏ పి 14,580 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా 855 మెట్రిక్ టన్నులు నిల్వ ఉంది. ఎంఓటి 9,560 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా 484 మెట్రిక్ టన్నులు నిల్వ ఉంది. కాంప్లెక్స్ ఎరువులు 45,247 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా 8377 టన్నులు నిల్వ ఉంది. ఎస్ ఎస్ పి 5275 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా 532 మెట్రిక్ టన్నులు నిల్వ ఉంది. సూర్యాపేట జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం పంటల సాగు సంబంధించి అంచనాలను సిద్ధం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా సంబంధిత శాఖ అధికారులు అంచనాలను సిద్ధం చేశారు. రోహిణి కార్తె లో వర్షాలు కురవడం వాతావరణం అనుకూలంగా ఉండడంతో రైతులు ఆయా జిల్లాల్లో వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించారు. రైతులు మేలు రకం విత్తనాలను కొనుగోలు చేసుకుంటున్నారు. కొందరు రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మేలు రకం విత్తనాలను తెచ్చుకుంటున్నారు. నకిలీ విత్తనాల బారిన రైతులు పడకుండా పోలీస్, వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు విత్తన దుకాణాలను తనిఖీలు చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాల కొనుగోలుకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇస్తున్నారు. వరి నాట్లు వేసేంతవరకు అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలపై గట్టి నిగా ఉంచనున్నారు. ప్రస్తుతము దుక్కులు దున్నుతున్న రైతులకు మంచి వర్షాలు కురిసిన తర్వాతే విత్తనాలను విత్తాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మృగశిర కార్తె ప్రారంభానికి ముందే వర్షాలు కురవడం వాతావరణం చల్లబడడంతో రైతులు సాగుకు సమాయత్తమవుతూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు..

## కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు ఎగుమతి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ శాఖల మంత్రులతో పాటు ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, వ్యవసాయ సేద్యం కు విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకోవాలన్నారు. భూభారతి సదస్సులను జూన్ మూడవ తేదీ నుంచి 20వ తేదీ వరకు 18 రోజులపాటు నిర్వహించాలని, ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి చేయించాలని ,అంటు రోగాలు వ్యాప్తి చెందకుండా వైద్యశాఖ గ్రామాలలో పర్యటించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...రుతుపవనాలతో వర్షాలు కురుస్తున్నందున రైతులు ఇబ్బంది పడకుండా దాన్యం కొనుగోళ్లలో వేగవంతం చేయాలని, వాహనాలను అధికంగా ఏర్పాటు చేసి రవాణా చేపట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మూడు లక్షల 33 వేల 531 మెట్రిక్ టన్నుల ధాన్యం ను 37, 655 మంది రైతుల వద్ద కొనుగోలు చేసి 671 కోట్లను రైతు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట, వలిగొండ ప్రాంతాలలో ఇంకను 25 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ధాన్యం ఉన్నందున అధికారులు సత్వరమే క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని రవాణా చేపట్టేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి పోలీస్ శాఖ సహకారంతో వాహనాలతో వెళ్లాలని ఆదేశించారు. రైతులు సాగు చేసేందుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను వెంటనే తెప్పించుకోవాలని కొరతను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామన్నారు నకిలీ విత్త నాలు, ఎరువులు, పురుగుమందులను విక్రయించే వారిపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి ,ఆర్డీవోలు కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి ,సివిల్ సప్లై అధికారులు హరికృష్ణ ,రోజా రాణి ,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, హౌసింగ్ పిడి విజయ్ కుమార్ సింగ్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు చుట్టం భూ భారతి చట్టం

**(మొదటి పేజీ తరువాయి..)**

పవార్ ,అదనపు కలెక్టర్ రాంబాబు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు.

యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హమాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.

ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ వివి అప్పారావు, డిఎం సివిల్ సప్లై ప్రసాద్, డిసిఎస్ఓ పద్మ, పిడి హౌసింగ్ ధర్మారెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్‌మెంట్.. అయినా నో బెనిఫిట్స్

**(మొదటి పేజీ తరువాయి..)**

గత ఏడాది ఉద్యోగ విరమణ ప్రక్రియ పూర్తి చేసుకుని ఏడాది గడిచిపోతున్నా 65 సం.రాలు పూర్తి చేసుకున్నా టీచర్లు, హెల్పర్లను విధుల నుంచి రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ గత ఏడాది ఏప్రిల్ నుంచి తప్పించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 61 సం.రాల వరకు సర్వీసులో కొనసాగుతుండగా గౌరవ వేతనంతో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు మాత్రం 65 సం.రాల పాటు విధుల్లో కొనసాగే అవకాశాలు కల్పించి సర్వీసు గుర్తింపుగా ఉద్యోగ విరమణ సమయంలో గత ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. ఏడాది గడిచిపోతున్నా రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్‌ను అడ్రస్ లేకుండా పోయింది. బెనిఫిట్స్‌పై కమిట్‌మెంట్‌తో ఉన్నట్లు కన్పించడం లేదు. పదవీ విరమణ పొందిన తమకు రావాల్సిన ప్రయోజనాల నిమిత్తం సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా గోడు వినిపించుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. 40 ఏళ్ల పాటు నామ మాత్రం వేతనాలపై విధులు నిర్వహిస్తూ శ్రమను దారపోసి సేవలు అందించి నేడు ఉత్తి చేతులతో ఇంటికి వచ్చామన్న నిర్వేదం బాధిత ఐసిడిఎస్ సిబ్బందిలో వ్యక్తమౌతుంది.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఐసిడిఎస్ ఉద్యోగులకు విరమణ ప్రయోజనం ప్రకటించినప్పటికీ వాటిని కార్యాచరణలోకి తీసుకరాలేకపోయింది. అంగన్‌వాడి కేంద్రాల్లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందే ఆయాలకు రూ.50 వేలు, టీచర్లకు రూ.లక్ష రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మరొక్క అడుగు ముందుకు వేసి తాము అధికారంలోకి రాగానే ఆయాలకు రూ.లక్ష, టీచర్లకు రూ.2 లక్షల బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిపోతున్నా అంగన్‌వాడి కేంద్రాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలను ఇచ్చే దిశగా కార్యాచరణపై దృష్టి సారించడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తమ రిటైర్డ్‌మెంట్స్ బెనిఫిట్స్ రెట్టింపు ఆవుతాయని ఆశ పెట్టుకున్న బాధితుల ఆశలు అడియాశలుగానే మారాయి. వాస్తవంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కటిక పేదరికంలో మగ్గుతున్న గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడంలో ఐసిడిఎస్ టీచర్లు, ఆయాలు కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో సుమారుగా 4206 ఐసిడిఎస్ కేంద్రాలు కొనసాగుతుండగా, అందులో యాదాద్రి జిల్లాలో 901, సూర్యపేట జిల్లాలో 1209, నల్లగొండ జిల్లాలో 2096 కొనసాగుతున్నాయి. గత ఏడాది ఏప్రిల్ 30 లోపు 109 ఆయాలు, 20 మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. ఏడాది గడుస్తున్నా వీరికి నయా పైసా రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అందిన దాఖలాలు లేవు. ఇదే పరిస్థితి సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో పదవీ విరమణ పొందిన ఆయాలు, టీచర్లకు ఇదే పరిస్థితి నెలకొంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంలో కార్యరూపం దాల్చకపోయినా కనీసం గతంలో ప్రకటించిన ప్యాకేజి నిధులైనా విడుదల చేసి తమను ఆదుకోవాలని బాధితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పదవీ విరమణ పొందిన టీచర్లు, ఆయాలల్లో కొంత మంది ఇటీవల అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పరిధిలో చనిపోయిన దాఖలాలు లేకపోలేదు. ఏప్రిల్ 30, 2025లోపు మరో 20 మంది ఐసిడిఎస్ టీచర్లు పదవీ విరమణ పొందినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని దశాబ్దాల తరబడి నామమాత్రపు గౌరవ వేతనంతో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఆయాలను, టీచర్లను హక్కున చేర్చుకోవడానికి రిటైర్డ్‌మెంట్స్ బెనిఫిట్స్‌ను నైనా ఎప్పుడు, ఎలా అందిస్తారో వేచి చూడాల్సిందే.

## అనంతగిరిలో ఘనంగా తిరంగా యాత్ర



*అనంతగిరి మే 27 ప్రభాత వార్త:*
ఆపరేషన్ సింధూర్ విజయాన్ని బ్రైజెపరచుతూ, భారత త్రివిధ దళాలకు మద్దతుగా మండల కేంద్రంలో మంగళవారం తిరంగా యాత్రను నిర్వహించారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు చింతకుట్ల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామాలయం నుండి పాదయాత్రగా ఎన్టీఆర్ చౌక్ వరకు తిరంగా యాత్ర కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న నాయకులు భారత్ మాతా కీ జై, జై జవాన్ వంటి నినాదాలతో గగనాన్ని మార్మోగించారు. భారత్ రక్షణ బలగాల ధైర్యసాహసానికి నిదర్శనంగా నిలిచిన ఆపరేషన్ సింధూర్ విజయాన్ని స్మరించుకుంటూ, దేశ సైనికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, సీనియర్ నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, బొలిశెట్టి కృష్ణయ్య, మల్లె బోయిన వెంకటేష్ యాదవ్, సాతులూరి హనుమంతరావు, తాళ్ళ నరేందర్ రెడ్డి, కొండా హరీష్ గౌడ్, వై వెంకట్ నర్సయ్య, వై రామారావు, పి రామారావు, సిద్దయ్య, యాకూబ్, వెంకటేష్ నాయక్, వీరేంద్రనాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి.



*కోదాడ మే 27, ప్రభాతవార్త:*
కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి మార్కెట్లో వసతులు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి తెలిపారు. మంగళవారంవ్యవసాయ మార్కెట్ లో కావలసిన వసతులు, నిర్మించబోయే నిర్మాణాలపై వ్యవసాయ మార్కెట్ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ పరిశీలించి, ఉన్నతాధికారులు , మార్కెట్ కమిటీ పాలకవర్గం, ఇంజనీరింగ్ అధికారులతో మార్కెట్ కమిటీ లో కావలసిన వసతులు, నూతనంగా చేపట్టే నిర్మాణాల గురించి చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ జి లక్ష్మీ ్మబాయి, జేడీఎంపి శ్రీనివాస్, ఎస్ ఈ ఆర్ లక్ష్మణ్, డి ఈ ఈ రవీందర్, డీఎంవో శర్మ, మార్కెట్ సెక్రటరీ రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుదీప్, వైస్ చైర్మన్ బషీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

*చింతపల్లి,27మే,ప్రభాతవార్త:*
చింతపల్లి మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని



సంవత్సరాలనుండి గ్రామం మద్యలోనుండి ఉన్న 11కెవి విద్యుత్ వైర్లు తొలగించడంతో గ్రామస్తులు మంగళవారం శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్యగౌడ్ మాట్లాడుతూ గత పాలకులకు గ్రామంలో ఇండ్ల మద్యనుండి ఉన్న ఈ విద్యుత్ వైర్ల కారణంగా గ్రామస్తులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే బాలునాయక్‌కు విషయం తెలియజేయడంతో, వెంటనే స్పందించి గ్రామం మద్యలో ఉన్న 11కెవి వైర్లను తొలగించి, గ్రామం చివరినుండి వేయించినట్లు పేర్కొన్నారు. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, కృష్ణయ్యగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాటేపాక సతీష్, కొండల్, పల్లపు శివ, లింగం, అశోక్, మహేందర్, లోకేష్,


## ఘనంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు



*మేళ్లచెరువు మే 27 ప్రభాతవార్త*
స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన న్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చ నలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్య లు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు మండల నర్సరీలలో లక్షా 48 వేల మొక్కలను పెంచుతున్నాం

*మేళ్లచెరువు మే 27 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం నర్సరీలను, గతంలో నాటిన వనమహోత్సవం హరితహారం మొక్కలను, పల్లె ప్రకృతివనములను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మేళ్లచెరువు, వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాధవరం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా గ్రామ పంచాయితీల పరిధిలో 14 నర్సరీలలో 1 లక్ష 48 వేల 98 మొక క్కలను పెంచుతున్నామని అనా న్నరు. ఈ సంవత్సరంలో మేళ్లచెరువు మండలమునకు వన మహోత్సవం టార్గెట్ 62 వేల 110 మొక్కలు రోడ్లకు ఇరువైపులా, పాఠశాలలు, దేవాలయాలు, కార్యాలయాల ఆవరణలో, అన్ని గ్రామాలకు ఇంటింటికి 6 మొక్కల చొప్పున 65,490 మొక్కలు మొత్తం మీద1 లక్ష 27 వేల 600 మొక్కలు నాటాల్సిన లక్ష్యమని తెలిపారు. నర్సరీలలో గుల్‌మోహార్, డెకోమా, టేకు, వేప, చింత, గానుగ, రావి, మలబార్, గుమ్మడి, ఉసిరి, ఈత, ఖర్జూర, మందార, గన్నేరు, జామ, బొప్పాయి. బత్తాయి, సీతాఫలం నీడ నిచ్చే మొక్కలను, పూలమొక్కలను, పండ్ల మొక్కలను శ్రద్ధంగా పెంచుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపివో కన్నెకంటి శైలజ, ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు గ్రామ పంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల మహాసభ విజయవంతం చేయాలి

*చింతపల్లి,27మే,ప్రభాతవార్త:*
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి పోలె వెంకటయ్య కోరారు. మంగళవారం పికె మల్లేపల్లి గ్రామశాఖ సమావేశంలో మాట్లాడుతూ జూన్9న మాల్ వెంకటేశ్వర్ నగర్‌లో నిర్వహించనున్న సిపిఐ మండల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని అఇన్న గ్రామాలనుండి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ సత్యం, ు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావులు హాజరవుతు న్నారని తెలిపారు. గ్రామశాఖ నూతన కార్యదర్శిగా అయితేపాక సైదులు, మిడిదొడ్డిరామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య, లక్ష్మయ్య, రామచంద్రం, చెన్నయ్య, అబ్బయ్య, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

*కట్టంగూర్, మే 27, ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం ముత్యాలమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సొల్లగూడెంనకు చెందిన వనం లక్షి ్మ ( 53 ) అనే మహిళ తన కుమారునికి జ్వరం రావడంతో మందులు, టిఫిన్ తెచ్చేందుకు మంగళవారం ఉదయం గ్రామం నుంచి హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపైన మట్టి రోడ్డుపై నడుచుకుంటూ వస్తుండగా హైదరాబాదు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న గూడ్స్ వాహనం ఢీ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన వనం లక్షి ్మని స్థానికులు గమనించి సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. బాగా చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి కుమారుడు వనం తిరుమలేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్టు కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. రవీందర్ తెలిపారు.

## రాజపేటలో వ్యక్తి ఆత్మహత్య.

*రాజాపేట, మే 27 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఎక్కలదేవి వెంకటేష్ (45) ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం ఈ విషయం బయటపడింది. ఇంట్లో నుండి దుర్గంధం రావడంతో సమీప నివాసితులు పోలీసులకు సమాచారం ఇవ్వగా అతి కష్టంపై తలుపులు తెరవడంతో ఎక్కడ దేవి వెంకటేష్ ఉరేసుకున్న విషయం బయటపడింది. మూడు రోజుల క్రితం వెంకటేష్ ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## తాటి చెట్టు పై నుండి పడి గాయపడ్డ గీత కార్మికుడు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ఆత్మకూరు(ఎస్)మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన బత్తిని వెంకన్న సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాద వశాత్తూ మోకు జారీ చెట్టు పై నుండి కింద పడి తీ ్ర వ ం గ ా గాయ ం వ డ్డా డ ు. వైద్యం నిమిత్తం 108 ద్వారా సూర్యపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మంగళవారం ప్రభుత్వ హాస్పిటల్ లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు గాయపడ్డ వెంకన్నను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వెంకన్న కు ప్రభుత్వం వెంటనే 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బుడిగ లింగయ్య అవిరె అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు లో అక్రమ మద్యం పట్టివేత

*రాజాపేట, మే 27 ప్రభాతవా ర్త*
రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ఆలేరు ఎక్సైజ్ పోలీస్ బృందం మంగళవారం సాయంత్రం చేపట్టిన తనిఖీలో 11 బాటిళ్ల అక్రమ మద్యం లభించడంతో కేసు నమోదు చేశారు. ఈ దాడిలో ఎస్సై నిరోష తో పాటు ఆలేరు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

మునగాల మే 27 ప్రభాతవార్త



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకొని క్రమ శిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచే దూరంగా ఉండాలని తెలిపారు.నేటి యువత రేపటి భావి భారత పౌరులని, డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు.సమాజంలో పెరుగుతున్న సాంకేతికత కారణంగా చిన్న పిల్లలు సెల్ ఫోన్ వాడకం పెరగడం వల్ల ఆలోచనా విధానం మారిపోతుందని అన్నారు. ఒక పరిణతి వచ్చే వరకు సెల్ ఫోన్ ఇవ్వకపోవడం మంచిదని, ప్రతి ఇంట్లో పిల్లల ఫోన్ వాడకంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని కోరారు.

# వరికి ప్రత్యామ్నాయం గా ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి



అనంతగిరి మే 27 ప్రభాత వార్త :

వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ కోరారు.మండల పరిధిలోని త్రిపురారం గ్రామంలో ఆయిల్ పామ్ సాగు పైన రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు.ఎరువులు,అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/ చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు.నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు.ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ క్షేత్ర సహాయకులు మట్టపల్లి నరేష్ గౌడ్,పలువురు రైతులు పాల్గొన్నారు.

# సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కోదాడ, మే 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రామాపురం రోడ్డు వద్ద ఉన్న తెలంగాణ ఆంధ్రా రాష్ట్రాల అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల తనికి పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. చెక్ పోస్ట్ ల నందు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సన్నరకం వరి ధాన్యం, అక్రమ మద్యం, గాంజా, పిడిఎస్ బియ్యం లాంటివి అక్రమంగా రవాణా జరగకుండా చూడాలని, అక్రమ రవాణాను నిరోధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే సన్నరకం వరి, మద్యం, ప్రభుత్వ పంపిణీ బియ్యం, పశువుల అక్రమ రవాణా జరగకుండా నిరోధించడం కోసం, అనుమానిత వ్యక్తులు జిల్లాలోకి రాకుండా ఉండడం కోసం జిల్లాలో పోలీస్, రెవెన్యూ, అగ్రికల్చర్, పశు వైద్యాధికారులు, పంచాయితీరాజ్ అధికారులతో కలిపి ఆరు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి పోలీసు సిబ్బంది మూడు విడతల్లో 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడిన, కబేళాలకు తరలించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ అవసరాల కోసం ఆవులు, ఎద్దులు రవాణా చేస్తే ఎక్కడి నుండి రవాణా చేస్తున్నారో సంబంధిత పశు వైద్యాధికారి అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. అనుమతులు ఉన్నప్పటికీ పశువులు ఇబ్బంది పడే విధంగా గాయాలయ్యే విధంగా వాహనాల్లో పరిమితికి మించి రవాణా చేయవద్దని సూచించారు. ఈ తనిఖీలలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి, ఎస్సై అనిల్, చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణంతో తొలగిన ఇక్కట్లు



నడిగూడెం, మే 27, ప్రభాతవార్త:

గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలిగాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు కావడంతో మురుగు కాలువల నిర్మాణం, అంతర్గత సీసీ రోడ్లు నిర్మించారు. వర్షం కురిస్తే మురుగునీరు రహదారులపై ప్రవహించటము, వీధులన్నీ బురదమయం కావడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. మురుగు కాలువలు, సీసీ రోడ్లు నిర్మించడంతో ఇబ్బందులు గట్టు ఎక్కాయి. మండలంలోని బృందావనపురం వేణుగోపాలపురం కేశవాపురం కరివిరాల కాగిత రామచంద్రపురం సిరిపురం నారాయణపురం వల్లపురం శ్రీరంగాపురం చాకిరాల రత్నవరం తెల్లబెల్లి తదితర గ్రామాలలో ఈ రోడ్లు నిర్మించారు. ఒక్కొక్క గ్రామానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పది లక్షలు మంజూరు కావడంతో పనులు చేపట్టారు. పనులు పూర్తికావస్తున్నాయి. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో మురుగు కాలువలు నిర్మించడంతో ఇబ్బందులు గట్టెక్కాయి. సీసీ రోడ్ల నిర్మాణంతో రాకపోకలకు సౌకర్యంగా ఉందని ప్రజలు అంటున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం



మునగాల మే 27 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన ద్రోణ నరహరి పదవీ విరమణ సందర్భంగా కొక్కిరేణి గ్రామంలో తన నివాసంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా సుదీర్ఘంగా 43 సంవత్సరాలు చేస్తూ పోస్ట్ ఆఫీస్ లో ఎస్బీలు ,ఆర్డీలు పి ఎల్ ఐ ,ఎస్ ఎస్ టి ఇతర చిన్న వాళ్లకు పెద్ద వాళ్లకు ఇన్సురెన్సులు కట్టించేవారన్నారు. 2005 నుంచి ఉపాధి హామీ కూలీల పైసలు చుట్టుపక్కల ఏడు గ్రామాలకు సుమారు 100 కోట్ల రూపాయలు పంపిణీ చేశారు. వృద్ధాప్య ,వికలాంగుల, వితంతుల పింఛన్ల డబ్బులు కూడా పోస్ట్ ఆఫీస్ ద్వారా పంపిణీ చేసేవారిని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వక్కవంతుల. ప్రభాకర్ రావు, రావులపెంట. వెంకన్న, రావులపెంట. బ్రహ్మం,రేఖ. లింగయ్య, గ్రామ పెద్దలు నాయకులు పోటు అశోక్ కుమార్, మాజీఎంపిటిసి ఎర్రం శ్రీనివాస్ రెడ్డి ,నందిగామ. సైదులు, ధరావత్ .రవి, పోటు. వెంకటరామయ్య, వట్టెపు చిన్న సైదులు, వెంకటరమణ, బాలయ్య నగేష్ సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.


# నిబంధనలకు లోబడి ఇండ్లు నిర్మించుకోవాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

కూసుమంచి, మే 27 (ప్రభాతవార్త) :

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనలకు లోబడి ఇంటి నిర్మాణం చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మంగళవారం మండలంలోని గైగొళ్లపల్లి గ్రామంలో లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400నుంచి 600చదరపు అడుగుల విస్తీర్ణంలోనే ఇళ్ల నిర్మించాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి మొత్తం నాలుగు దశలలో బిల్లులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో ఇంటి నిర్మాణం వెంటనే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి కావలసిన ఇసుక ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఇంటి నిర్మాణానికి మేస్త్రీలు ఎక్కువ డబ్బులు డిమాండ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ రాంచంద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఈఈ, లాల్ సింగ్ తండా, గైగొళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# ఉపాధి పనుల పరిశీలన



నడిగూడెం, మే 27, ప్రభాతవార్త:

మండలంలోని కరివిరాల గ్రామంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి సింగ్ పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఏ ఏ పనులు చేస్తున్నారు అడిగి తెలుసు కున్నారు. నర్సరీని పరిశీలించి ఎన్ని మొక్కలు పెంచుతున్నారు తెలుసుకున్నారు. మొక్కల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండ వేడిమికి ఎండిపోకుండా మొక్కలను పెంచాలన్నారు. చెన్నకేశవపురం గ్రామంలో డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. తడి, పొడి చెత్త వేరు చేసి ఎరువులను తయారు చేసే విధానాన్ని చూశారు. గ్రామంలో పారిశుధ్య నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి తడి పొడి చెత్తను వేరు చేసి కంపోస్టు ఎరువులను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

నడిగూడెం, మే 27, ప్రభాతవార్త:

ప్రైవేట్, కార్పొరేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టేందుకు వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు లు విపరీతంగా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను వ్యాపారంగా మార్చారన్నారు. ప్రతి సంవత్సరం ఫీజులు పెంచుతున్నారే తప్ప తగ్గించడం లేదని అన్నారు. సామాన్యులు ఫీజులు చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులకు కావలసిన వస్తువులన్నీ ప్రైవేటు విద్యాసంస్థల్లోనే కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఫీజులను నియంత్రించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు.

# కొత్త రేషన్ కార్డులు మంజూరు

నడిగూడెం, మే 27, ప్రభాతవార్త:

ఈ నెలలో జిల్లాలో కొత్తగా 1238 రేషన్ కార్డులు మంజూరు చేశారు. జూన్ 1 నుంచి కొత్తగా కార్డులు పొందిన వారికి రేషన్ బియ్యం ఇవ్వను న్నారు. జిల్లాలో 610 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. జిల్లాలో 3,26, 057 రేషన్ కార్డులు ఉన్నాయి. కొత్తగా 1238 రేషన్ కార్డులు మంజూరు చేశారు. దరఖాస్తులు చేసుకున్న నెల రోజుల వ్యవధిలోనే కార్డులు మంజూరు చేశారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు కుటుంబ సభ్యుల పేర్లను చేర్చే ప్రక్రియ నిరంతరము కొనసాగుతుంది. దరఖాస్తులు చేసుకో గానే క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హులను నిర్ణయిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. పాత కార్డులో పేరు ఉంటే నేరుగా తాసిల్దార్ లయానికి వెళ్లి పేరు తొలగించుకోవలసి ఉంటుంది. కొత్త రేషన్ కార్డులు పొందిన వారికి జూన్ 1 నుంచి బియ్యం అందజేయనున్నారు. వారందరికీ ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి.

# సబ్సిడిపై జీలుగ విత్తనాలు..

..... కోదాడ, మే 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని లోని రైతులకు జీలుగ పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారిని పాలెం రజని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 50!! రాయితీ తో 160 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉండగా, 30కేజీ బస్తా పూర్తి ధర 4275 రూపాయలకు గాను 50!! రాయితీ తో 2137 రూపాయలకు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని కోదాడ చిమిర్యాల కాపుగల్లు ప్రాథమిక సహకార సంఘాల యందు, కోదాడ ఎన్ డి సి ఎం ఎస్ నందు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావలసిన రైతులు దరఖాస్తు తో పాటు పట్టాదార్ పాస్ బుక్ ఆధార్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు.

## విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి జిల్లా విద్యాధికారికి వినతి

*భువనగిరి రూరల్ మే 27 (ప్రభాతవార్త):*

బిఆర్ఎస్ భువనగిరి పట్టణ, మండల యువజన,విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాధికారికి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్యలు తీసుకొని పక్షంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో యువజన విభాగం పట్టణ అధ్యక్షులు పెంట నితీష్,మండల అధ్యక్షులు ముల్లె నాగేంద్ర



బాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు కంకల మహేష్ నాయకులు ఇండ్ల శ్రీను,యాస సంతోష్ రెడ్డి, మోత్కుపల్లి అజయ్,రొయ్యల పవన్,తుమ్మల వినోద్,భూషపక మనీష్,అరిగే విక్రాంత్,సురేష్ ముదిరాజ్,ఉదయగిరి ఆకాష్,రసాల లింగస్వామి,సుమన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

*భువనగిరి రూరల్ మే 27 (ప్రభాతవార్త :*



భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు పల్లెపాటి యాదగిరి ప్రమాదానికి గురై తలకు తీవ్ర గాయం కాగా విషయం తెలుసుకున్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హైదరాబాద్ లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యాదగిరిని మంగళవారం పరామర్శించి తన వంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## కాలుష్యకారక పరిశ్రమ పరిశీలన

*బీబీనగర్, మే 27 (ప్రభాతవార్త):*



మండలంలోని మహాదేవపురం గ్రామంలో గల ఈకో కెమికల్ పరిశ్రమ తమ ఇష్టారాజ్యంగా విషవాయువులను వదలడంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని సోమవారం జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో మంగళవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి వెంకన్న పరిశ్రమ సందర్శించి పరిశీలించారు. పరిశ్రమలో ఉత్పత్తి అయ్యే పదార్థాలన పరిశీలించి, పత్రాలను పరిశీలించారు. పరిశ్రమ వెదజల్లే రసాయన వ్యర్థ వాయు కాలుష్యాలతో గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. పరిశ్రమను మూసివేయాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై అధికారులకు ఇక్కడి పరిస్థితులను వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, దండెం ప్రభాకర్, వెంకటేష్ భాదిని ఆంజనేయులు, మూలస్వామి గౌడ్, చెవుల పద్మారెడ్డి, చెవుల నరేందర్ రెడ్డి, వెంగళ భూపాల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, పద్మా రెడ్డి, లక్ష్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అవమావాస్య సందర్భంగా అన్నదానం

*నార్కట్పల్లి (ప్రభాతవార్త మే 27*

అమావాస్య సందర్భంగా మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేసే భక్తుల కొరకు యల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద ఉన్న శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం వృద్ధాశ్రమం నిర్వాహకులు ప్రతినెలా నిర్వహించినట్లే మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాట చేశారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు స్వామి వారిని దర్శించుకుని సత్రం వద్ద సేదతీరి ఆకలిని తీర్చుకుని తిరుగుప్రయాణం అవుతూ ఇటువంటి మంచి ఏర్పాట్లు చేసినందుకుగాను నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి, మంత్రులను కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*భువనగిరి, మే 27 (ప్రభాతవార్త :*





ఆధ్యాత్మిక పర్యటన ముగించుకొని వచ్చిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ మంత్రులను కలిసి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. మంగళవారం ఆయన హైదరాబాద్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ..మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి ని, దామోదర రాజనర్సింహ , తుమ్మల నాగేశ్వరరావుల ను మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి,అరుణాచలం పుణ్యక్షేత్రాలనుంచి తెచ్చిన స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆలేరు నియోజకవర్గం లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు , పలు సమస్యలను వారి దృష్టి కి తీసుకుపోయారు. ప్రభుత్వ విప్ తీసుకుపోయిన సమస్యలను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి, మంత్రులు సానుకూలత వ్యక్తం చేశారు.

## భారత తొలి ప్రధాని చాచా నెహ్రూ కు జే బి ఎం ఆద్వర్యంలో ఘన నివాళులు

**కొడారి వెంకటేష్ జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్**

*భువనగిరి, మే 27 (ప్రభాతవార్త :*

భారత తొలి ప్రధాని, పిల్లల పక్షపాతి , అభివృద్ధి ప్రదాత పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి ని భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో జరుగుతున్న పిల్లల వేసవి శిక్షణా శిబిరం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలతో కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్(జే బి ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత్ లో తొలి ప్రధాని నెహ్రూ రూపొందించిన "పంచవర్ష ప్రణాళికలు" విద్య యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రాథమిక స్థాయి వరకు "ఉచిత నిర్బంధ విద్యను" అమలు చేసి, అందించారని ఆయన అన్నారు. విద్యా రంగంతో పాటు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను జవహర్ లాల్ నెహ్రూ అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన అన్నారు. . ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ ఎర్ర శివరాజ్, సమ్మర్ క్యాంపు కో ఆర్డినేటర్ పిట్టల అంజయ్య, పిట్టల వెంకటేష్, ఇంద్రయ్య, శివ కుమార్, సాయి కుమార్, సాయినాథ్, సోహెల్, విద్యార్థులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు పంపించాలి

*రామన్నపేట, మే27 (ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు పంపించాలి యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి ఆదేశించారు. మంగళవారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత 17!! వచ్చేటట్లుగా ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసి సంబంధిత కేంద్రాలకు అందజేయాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం ముందస్తుగా వర్షాలు వస్తున్నందున సత్వరమే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు

## ఘనంగా జవహర్లాల్ 61వ వర్ధంతి వేడుకలు

*రామన్నపేట, మే27 (ప్రభాతవార్త*



పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ 61వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధానిగా ఎన్నో సేవలు చేశారని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, గోదాసు సుగ్రీవులు మొహమ్మద్ నాసర్ ,నాగులంచ సత్యనారాయణ రావు మొహమ్మద్ జానీ ,కొత్త పెళ్లి అబ్రహం కుమార్, గొలుసుల ప్రసాద్, నోముల ప్రవీణ్ కుమార్, యశ్వంత్, మచ్చ గిరి, మొహమ్మద్ దస్తగిరి, పరుశురాములు ,వెంకట్ రెడ్డి, మల్లయ్య ,రాజేష్ ,యాదగిరి ,నరసింహ, మొహమ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు

## పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 27*

మండల సీనియర్ జర్నలిస్ట్,ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ ప్రజ్ఞాపురం శివశంకర్ జ్యోతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మండల కేంద్రంలో నిత్యం నిరుపేదలకు, బాటసారులకు అన్నదానం చేస్తున్న మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా పట్టణ కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో దైద నాగరాజు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నిత్య అన్నదాన కార్యక్రమానికి తోడై మంగళవారం శివశంకర్ జ్యోతి దంపతులు పేద ప్రజలకి అన్నదానం చేశారు. ఇది మహా పుణ్యకార్యం,అందరం అందరి జీవితాలలో ముఖ్య రోజులలో 100మంది మధ్యలో 100మంది కడుపు నింపేలా కార్యక్రమం చేపడదాం అని శివ శంకర్ దంపతులు పిలుపునిచ్చారు.

# ఈ పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలి

చింతపల్లి,27మే,ప్రభాతవార్త:

ఈ పాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలని దేవరకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీలక్ష్మి అన్నారు. మంగళవారం చింతపల్లి మండలంలోని ఫర్టిలైజర్ డీలర్స్ కు కోరమండల్ ఇండియా లిమిటెడ్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కొత్త ఎల్1ఈ పాస్‌మిషన్లను మదనాపురం రైతు వేదికలో డీలర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ శ్రీలక్ష్మి మాట్లాడుతూ డీలర్లు ఎప్పటికప్పుడు ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన పూర్తి వివరాలను యాప్‌లో నమోదు చేయడంతోపాటు ఈ-పాస్ యంత్రాలను తప్పనిసరిగా వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి డీలర్ తమ దుకాణాల్లో చూపే నిల్వలు ఈ



పాస్‌లో చూపించే నిల్వలతో సమానంగా ఉండాలన్నారు. విక్రయించిన రైతుల వివరాలతో పాటు రిజిస్టర్‌లో సంతకాలుచేసి వాటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. యాసంగి, వానాకాలం సీజన్‌లో రైతులు ఎక్కువగా డిఏపి, యూరియాను వినియోగిస్తారని, కొత్తగా తీసుకువచ్చిన యాప్‌లో ఎరువుల దుకాణాల్లో ఉండే నిల్వల వివరాలు ఎప్పటికప్పుడు అధికారులు తెలుసుకొనే వీలుంటుందని, ఎరువుల నిల్వలపై ఖచ్చితమైన లెక్కలు ప్రభుత్వంవద్ద ఉంటాయని అన్నారు. నిల్వలు సరిపడా లేకపోతే వెంటనే సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో రైతులకు ఎరువుల కొరత సమస్య ఉండదని, జూన్ కాలం ఎంతో జాగ్రత్తగా ఉండి ఆధార్ కార్డు లింకు చేసిన తరువాతనే ఎరువులను పంపిణీ చేయాలని, గతంలో మాదిరిగా తప్పులు చేయకుండా ఎంత దిగుమతి చేసుకున్నారు, ఎంత ఎరువులు ఎవరిపేరుమీద అమ్మారు అనేది ఇక్కడినుంచి ఢిల్లీకి కూడా తెలిసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి, కోరమండల్ జిల్లా సేల్స్ ఆఫీసర్ సతీష్, చింతపల్లి మంల ఇన్చార్జ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# టిజెఎఫ్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి,27మే.ప్రభాతవార్త:

ఈ నెల 31వ తేదీన హైద్రాబాద్‌లోని జలవిహార్‌లో నిర్వహించే టిజెఎఫ్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని టియుడబ్ల్యూహెచ్ 143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రంలో టియుడబ్ల్యూహెచ్ 143 నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్ము ఆంజనేయులు ఆధ్వర్యంలో యూనియన్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం టిజెఎఫ్



రజతోత్సవసభను పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయశంకర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టులఫోరం అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, బలమైన ఉద్యమాన్ని నిర్మించి ఢిల్లీదాకా పోరాటాలను కొనసాగించిందన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో టిజెఎఫ్ ముఖ్య పాత్రపోషించిందన్నారు. మాజీ సిఎం కెసిఆర్ టియు డబ్ల్యూహెచ్ 143కు 100 కోట్ల నిధులు కేటాయించడంతో ఎంతోమందికి ఆసరాగా నిలించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీరస్వామి, అన్నెబోయిన మట్టయ్య, వెంకట్‌రెడ్డి, నరహరి, గురుపాదం ఆంజనేయులు, సయ్యద్‌పాషా, బత్తుల సురేష్, నవీన్, లింగం, వేణు, సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కొడుకు ప్రేమ వివాహం తట్టుకోలేక తండ్రి ఆత్మహత్య

కొండమల్లేపల్లి,27మే.ప్రభాతవార్త:

కుమారుడి ప్రేమ వివాహం తట్టుకోలేక తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం నేరుడుగొమ్ము మండలం పేర్వాల గ్రామానికి చెందిన ఎరుకల యాదయ్యగౌడ్ (49)తన కొడుకు ప్రేమ వివాహం చేసుకున్నాడని, పరువుగా భావించి సమాజం తనను అగౌరవంగా చూస్తుందేమోనని మనస్థాపానికి గురై కొండమల్లేపల్లి గ్రామ శివారులో చింతచెట్టు తండా వెళ్లే రోడ్డు వద్ద నిర్మానుష్య స్థలంలో పురుగులమందు తాగి చనిపోయాడని తెలిపారు. రహదారివెంట వెళ్లేవారు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి, విషయం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి, మృతుని భార్య ఎరుకల కృష్ణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ

నాంపల్లి,27మే.ప్రభాతవార్త:



నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి బండారు శివ అన్నారు. మంగళవారం నాంపల్లి మండలంలోని పలు విత్తన దుకాణాలను ఆయన నాంపల్లి ఎస్ఐ అశోక్, సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న సమయంలో మండల పరిధిలోగల అధీకృత డీలర్స్ విత్తన చట్టం 1966కు లోబడి క్రయ విక్రయాలు చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం విక్రయాలు జరుగుతున్నాయా, నాణ్యతాప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయాలను పరిశీలించారు. చట్టాన్ని ఉల్లంఘించి వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 27




తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో చేపట్టిన ఆందోళనలలో పాల్గొనడానికి వెళ్తున్న నేపథ్యంలో పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడాన్ని ఖండిస్తూ ఇది రాష్ట్ర ప్రభుత్వ అణచివేతకు నిదర్శనమని మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ మండిపడ్డారు. ఈ సందర్భంగా చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ మాట్లాడుతూ, అక్రమ అరెస్టులతో సర్పంచుల ఉద్యమాలు ఆగవు అని, ప్రభుత్వ ధోరణిని మేము ఖండిస్తున్నాం అని, ఇది ప్రజాస్వామ్యానికి మచ్చ, అని అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. అలాగే, ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు విడుదల చేయాలని, లేకపోతే ప్రజా ప్రతినిధులుగా తమ కర్తవ్యాన్ని నిర్వహించలేనన్న పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీలో అభివృద్ధి కుంటుపడుతోంది. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని మల్గ బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్న నాయకులు చొరవ చూపి సమస్య పరిష్కరించకపోతే ఉద్యమం మరింత ఉధృతంగా మారుతుందని స్పష్టం చేశారు. అరెస్టు చేసిన వారిలో నార్కట్‌పల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు అశోక్ రెడ్డి, చిన్న నారాయణపురం కొత్త నరసింహ యాదవ్, చౌడంపల్లి సర్పంచ్ దుబ్బ మధు తదితరులు ఉన్నారు.

## ఘనంగా దివ్య సుదర్శన హోమం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 27



మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయంలో రోహిణీ నక్షత్రంను పురస్కరించుకుని దివ్య సుదర్శన హోమం మంగళవారం వేదమంత్రోచ్ఛరణల మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన హోమంలో భక్తులు చిట్టెడి వెంకటరెడ్డి, సింగం గిరిధర్ రాజేశ్వరి , దేవేందర్ గౌడ్ సుజాత , శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ,ఆంజనేయులు పద్మ ,కపిల్ కుమార్ , పరశురాం హేమలత , మార్క నారాయణ నాగమణి , బిక్షమయ్య అరుణ, శ్రీమన్నారాయణ రమాదేవి దంపతులు, పాల్గొన్నారు.




## సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మర్రిగూడ,27మే,ప్రభాతవార్త:



సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సర్పంచ్‌ల సంఘం ద్వారా ప్రజావాణిలో వినతిపత్రం అందజేస్తామని పిలుపు నిచ్చారు. అందులో భాగంగా మంగళవారం మాజీ సర్పంచులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు రాక చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బిల్లులు చెల్లిస్తామని మీడియాలో చెబుతున్నారేకానీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రతినిధులుగా గ్రామానికి సేవ చేసిన బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, కొండూరు మాజీ సర్పంచ్ కుంభం నర్సమ్మ మాధవరెడ్డి ఉన్నారు.

## ఆరుతడి పంటలపై అవగాహన సదస్సు

మర్రిగూడ,27మే,ప్రభాతవార్త:



వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడంద్వారాభూసారం పెరగడంతో పాటు అధిక పంట దిగుబడి ఉంటుందని మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు, మర్రిగూడ స్పెషల్ ఆఫీసర్ బి.వేణుగోపాల్ అన్నారు. మంగళవారం పంటమార్పిడి, ప్రత్యామ్నాయ పంటలపై మర్రిగూడ రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, కంది, పెసర, మినుము సాగు చేయడంద్వారా భూసారం పెంచుకోవడంతోపాటు నీటి ఆదా అవుతుందని, రైతులు విత్తనాలఎంపిక చేసుకునేపటప్పుడు అధిక దిగుబడి రకాలు ఎంచుకోవాడంద్వారా మంచి దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చని వివరించారు. ఒక ఎకరం వరి పంటకు సరిపోయే నీరు ప్రత్యామ్నాయ పంటలకు నాలుగు ఎకరాలకు సాగు చేయవచ్చని అన్నారు. పంటల మార్పిడివల్ల భూమిలో పోషక విలువలు పెంపొందుతాయని తెలిపారు. అదేవిదంగా ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పి.విజయ్‌కుమార్, జి.సుజాత, శ్రీలత, నాగస్వాతి, అరుణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు...

చింతపల్లి,27మే.ప్రభాతవార్త:



గ్రామాల్లో ఫర్టిలైజర్ యాజమాన్యం రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నాంపల్లి సిఐ రాజు హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్‌లో ఫర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయశాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు జిల్లాల కూడలి అయిన మాల్ వెంకటేశ్వరనగర్‌లో చింతపల్లి మండలంలోతోపాటు నాంపల్లి, మర్రిగూడ, యాచారం, మాడుగుల మండలాలకు చెందిన రైతులు పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తుంటారని, వివిద గ్రామాల నుండి వచ్చే రైతులు తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఫర్టిలైజర్ దుకాణాల యాజమాన్యం నిబంధనల ప్రకారం బ్లాక్ నెంబర్, బ్యాచ్ నెంబర్ కలిగిన పత్తి విత్తనాల బ్యాగ్‌లను మాత్రమే విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలను, ఎరువులను విక్రయాలు జరపాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్ఐ రమ్మూర్తి, వ్యవసాయ అధికారి శ్రావణకుమారి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బడులు నిలబడాలి



డిండి, మే 27 (ప్రభాతవార్త)

డిండి మండల శాఖ బాధ్యులు తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో అంతరాలు లేని సమాజం కోసం ప్రజలందరూ పాటుపడటం అనే సంకల్పంతో ముందుకు పోతున్న ప్రచార జాత రెండవ రోజు డిండి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అంతరాలు లేని విద్య ఏర్పడాలంటే పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా ఇది సాధ్యమవుతుంది. ఎందుకనగా ప్రైవేట్ బడిలో లక్షలు పోసి చదువుతున్నటువంటి విద్యార్థి ప్రభుత్వ బడిలో ఎలాంటి ఫీజులు లేకుండా చదువుతున్న పేద విద్యార్థికి అంతరం ఏర్పడుతుందని, ప్రభుత్వం ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు రామారావు, కోశాధికారి. శ్రీను ,ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ యం. ఖాజా రహమతుల్ల, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్.నారాయణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్యాంసుందర్, సీనియర్ నాయకులు తిరుపతయ్య, యాదయ్య, కార్యకర్తలు, నాగలక్ష్మి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ టీమ్ ఎరువుల దుకాణాల తనిఖీ

కట్టంగూర్, మే 27, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం మండల టాస్క్ ఫోర్స్ టీం పోలీస్ శాఖ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్, మండల వ్యవసాయ అధికారి వై.గిరి ప్రసాద్ లు ఆ దుకాణంలోని క్రిమిసంహారక మందులను, విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ఎవరైనా కల్తీ విత్తనాలు విక్రయిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. సందర్భంగా వారి వెంట పోలీస్ సిబ్బంది బందారు సతీష్ గౌడ్ తదితరులున్నారు.

## నైరుతికి ముందే వానకాలం సాగు

(ప్రభాతవార్త కేతేపల్లి మే 27



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నైరుతికి ఆగమనానికి ముందే రైతులు వానాకాలం సాగుకు సన్న సిద్ధమయ్యారు, తొలకరి పలకరించక ముందే దుక్కి పనుల్లో నిమగ్నమయ్యారు, ఇటీవల కురిసిన ముందస్తు వర్షాలు నేపథ్యంలో జిల్లాలోని ఆయా మండలాలు రైతులు పంట చేయలను సిద్ధం చేస్తున్నారు, మంచి రోజు చూసి విత్తనాల కనుగోలు చేపట్టనున్నట్లు చెబుతున్నారు, పూర్తిస్థాయిలో వర్షాలు కురిశాకే విత్తుకోవడం మేలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

## ఆగని డీలక్స్ బస్సులు ప్రయాణికుల అవస్థలు

(ప్రభాతవార్త నకిరేకల్ మే 27




ఆర్టీసీ అధికారుల అనాలోచిత నిర్ణయాలతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు, వ్యాపార కేంద్రంగా ఉన్న నకిరేకల్ పట్టణంలో ఆర్టీసీ డీలక్స్ బస్ స్టాప్ ఎత్తివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, నిత్యం ఇక్కడ నుంచి వేలాది మంది ప్రయాణికులు సూర్యాపేట నుండి నల్లగొండ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు, ఇటీవల డీలక్స్ బస్సు స్టాప్ ను ఎత్తు వేయడంతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



(ప్రభాతవార్త నకిరేకల్ మే 27

ఈనెల 31న హైదరాబాదులోని జలవిహార్ లో నిర్వహించనున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం టీ143 రజతోత్సవ వాల్ పోస్టర్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు, అనంతరం నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని సన్మానించారు, ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే టీ143 నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్, ప్రధాన కార్యదర్శి శేషరాజు వీరస్వామి, కార్యవర్గ సభ్యులు బెల్లి శంకర్, రహీమ్, నకిరేకల్ నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులు కొమ్ము గిరి, ప్రధాన కార్యదర్శి శిరస్సు రమేష్, నకిరేకల్ మండల అధ్యక్షుడు కొల్లు నరేష్ గౌడ్, కార్యదర్శి లక్ష్మీకాంత్, నియోజకవర్గం గౌరవ సలహాదారులు వడ్డకొండ రామ సాయిలు, ఉపాధ్యక్షుడు దేగటి శీను, కార్యదర్శి గుండ్లపల్లి వెంకన్న, కారంపూరి మధు, చెన్నోజు చంద్రశేఖర్, రంగనాద్ తదితరులు పాల్గొన్నారు.

## కవితకు స్వాగతం పలికిన లింగం గౌడ్

చిట్యాల, మే 27, (ప్రభాతవార్త



ఆమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్, నేస్తం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టీజీ లింగం గౌడ్ హైదరాబాదులో కలిసి స్వాగతం పలికారు.

## వాసవి క్లబ్ వనిత క్లబ్ ల అన్నదానం



(ప్రభాతవార్త నకిరేకల్ మే 27

నల్గొండజిల్లా నకిరేకల్లో ఈరోజు మంగళవారం రోజున అమావాస్యను పురస్కరించుకొని వాసవి క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్ సెంటర్లో సుమారు 200 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమంచేయడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో క్లబ్స్ ఐపిసి దేవరశెట్టి సత్యనారాయణ, వనిత క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బ్రహ్మదేవర పద్మ, క్లబ్స్ అధ్యక్షులు గుడిపాటి రవి, తెలుకుంట్ల రాజుశోభరాణి, కందగట్ల శ్రీశ్వేత, ఉపాధ్యక్షులు కందగట్ల బాలాజీ, కొండ్లె శైలజ; ప్రధాన కార్యదర్శులు శ్రీకాకోళ్ల వెంకన్న, రేపాల పరిమళ, కోశాధికారులు బ్రహ్మదేవర వేణు, పబ్బతి స్వాతి, రేపాల మనోజ్ కుమార్; సభ్యులు వీరవెల్లి రఘునాథ్, వాడకట్టు సంతోష్ తదితరులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

కట్టంగూర్, మే 27, (ప్రభాతవార్త

ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని పరడలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తిని కలిగి ఉండాలని, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరు తుందన్నారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన పొడిచేటి కృష్ణ గౌడ్ ఇంట్లో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, పరడ మాజీ సర్పంచి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పుట్టా నర్సింహారెడ్డి, గుండు పరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, గుండు శేఖర్ గౌడ్, చిక్కుల లింగయ్య, కానుగు విజయ, కాపు గంటి నరేష్, సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## పంటల మార్పిడి విధానంపై రైతులకు అవగాహన



(ప్రభాతవార్త కేతేపల్లి మే 27

కేతేపల్లి మండలం ఈరోజు వ్యవసాయశాఖ ద్వారా వానాకాలం 2025 సాగుకి రైతులు, సమయాత్తమవుతున్న తరుణంలో కేతేపల్లి, ఇనుపాముల, కొప్పోలు, గ్రామాలలో సమావేశం నిర్వహించి, రైతులు ప్రస్తుతం పండిస్తున్న వరి, పత్తి పంటలతో పాటుగా కొంతమేర పత్తి, వరికి బదులుగా నేల అనుకూలతను బట్టి కంది, ఆయిలపామ్, కూరగాయలు, పండి చవలసినదిగా రైతుసోదరులకు అవగాహనకలిగించటం జరిగింది, దీనివలన నేల భూసారం పరిరక్షించ బడుతుందని, తెలియచేయటం జరిగింది, విత్తనాలు కొను గోలు సమయంలో తీసుకోవలసిన జాగ్రతల గురించి తెలియచేయటం జరిగింది, ఈ కార్యక్రమం లో స్థానిక వ్యవసాయ అధికారి పురుషోత్తం, ఏఈ ఓ నాగరాజు, ఉమేష్, బాలరాజు, బందా జోజప్ప, సంజీవరెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, బత్తుల వేణు మాధవరెడ్డి, గద్దం రాజు, బత్తుల చలపతి రెడ్డి, అర్జున్ యాదవ్, కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన వర్షిత్ రెడ్డి

చిట్యాల, మే 27, (ప్రభాతవార్త

చిట్యాల ఎన్ హెచ్ 65 రోడ్డు విస్తరణ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ సంబంధించిన అండర్ పాసింగ్ బస్టాండ్ సమీపాన మరియు హై స్కూల్ దగ్గర్లో వనిపాకల వెళ్లే రోడ్డు సమీపాన అండర్పాసలను ప్రజలకు సౌకర్యం కోసం ఇవ్వాలని కోరుతూ కేంద్ర మంత్రివర్యులు మరియు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందచేయగా సంబంధిత అధికారులతో మాట్లాడి హామీ ఇచ్చారు. బస్టాండ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు కొనసాగుతుండగా జిల్లా బిజెపి అధ్యక్షుడు బిజెపి జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఆర్ ఓ, పిడి లతో మాట్లాడగా కాంట్రాక్టర్లతో డిజైన్ మార్పే విషయం పై మాట్లాడడం జరుగుతున్నది రెండు మూడు రోజుల్లో డిజైన్ మార్పి రెండు అండర్పాసులు ఇస్తామని అధికారులు తెలిపారు. చిట్యాల పట్టణా బిజెపి నాయకులు భానుక ఉదయ్, కందాటి చంద్రారెడ్డి ఉన్నారు.

## అండర్ పాసింగ్ లను ఏర్పాటు చేయాలి

చిట్యాల, మే 27, (ప్రభాతవార్త

చిట్యాల పట్టణంలో ఆరవై ఐదవ నెంబరు జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు నిర్మిస్తున్న మట్టికట్టపై మూడు చోట్లు అండర్ పాసింగ్ లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు నేషనల్ హైవే ఆథారిటీ అధికారులకు సిఫార్సు లేఖలను అందజేసినట్లు చిట్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి , డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, చిట్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చినమల్లయ్యలు మంగళవారం తెలిపారు. చిట్యాల పట్టణ ప్రజల అవసరాల మేరకు జాతీయ రహదారిపై పోలీస్ స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న అండర్ పాసింగ్ తో పాటు గా బస్ స్టేషన్ ఎదురుగా, వనిపాకల రోడ్డు వద్ద అండర్ పాసింగ్ లను అదనంగా నిర్మించాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి నేషనల్ హైవే ఆథారిటీ అధికారు

# నాగార్జునసాగర్ లో ప్రారంభమైన టి బి ముక్త్ భారత్ అభియాన్

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 27

నాగార్జునసాగర్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ పరిధిలో టి బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం డాక్టర్ నగేష్ ఆదేశాల మేరకు మంగళవారం నుండి ప్రారంభించినట్లుగా సూపర్వైజర్ కమలమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వంద రోజులు పాటు పైలాన్ కాలనీ,హిల్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో టీబీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. బి పి, షుగర్, కిడ్నీ డయాలసిస్, క్యాన్సర్, లివర్ సంబంధిత హై రిస్క్ అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి, టీబీ పేషెంట్లకు ఈ పరీక్షలు నిర్వహించి నమూనాలను టెస్టింగ్ సెంటర్లకు పంపిస్తామన్నారు. రిపోర్టులు



వచ్చిన తర్వాత అవసరమైన వారికి చికిత్సను అందిస్తామని తెలిపారు. ఈ విషయంలో నందికొండ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ సిబ్బంది గంగాబాయ్, లింగయ్య, ఆరోగ్య సలహాదారులు మంచా నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ అంజయ్య, ఆరోగ్యశ్రీ సిబ్బంది శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాల జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) ను సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్

నల్గొండ. ప్రభాతవార్త .మే 27

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ దొడ్డి కొమరయ్య భవనంలో మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి గా పనిచేస్తున్న డి ఇ ఓ బిక్షపతి అవినీతి అక్రమాల కు కేరాఫ్ అడ్రస్ గా మారాడని అన్నారు. గతంలో ఇష్టం సారంగా అక్రమ డిప్యుటేషన్లలో లక్షలాది రూపాయలు చేతులు మారాయని ఎస్ఎఫ్ఐ దశలవారీగా అనేక ఆందోళనలు చేయడం జరిగిందని అన్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్య వ్యవస్థకు మధ్య తెచ్చే జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఒ తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి గా పనిచేస్తున్న తీరు అగమ్యగోచరంగా ఉందని మహిళా ఉపాధ్యాయుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలకు తొత్తుగా వ్యవహరిస్తూ వారి ర్యాంకుల కోసం తాపత్రయపడ్డాడు తప్ప పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుల విషయంలో ఎలాంటి సాహసం చేయలేదని అన్నారు. గతంలో తన మొదటి భార్య అతనిపై అనేకారోపణలు చేసిన విషయం లోను ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. అవీ నీతి అక్రమాలకు పాల్పడిన ఉపాధ్యాయుల దగర మరియు మండల విద్యాశాఖాధికారి ల దగ్గర తనదైనా స్టైల్ లో కమిషన్లు గుంజడంలో నల్లగొండ జిల్లా డీఈవో కీ అవార్డు ఇచ్చిన తప్పు లేదని అన్నారు. నల్లగొండ జిల్లా డీఈవోపైసా మే పరమాత్మ అన్నట్టు వ్యవహరించడం లో మంచి దిట్ట ఆయనకు సాటి ఎవరూ లేరు అని అన్నారు.నల్లగొండ



జిల్లా డీఈవోఅవినీతి అక్రమ ాలపై తీగ లాగితే డొంక కదులుతుందని అనా న్నరు.2019నుంచి 6గురు జిల్లా కలెక్టర్ లు మారారు తప్ప నల్లగొండ జిల్లా డీఈవోస్థానం చలనం కాలేదంటే అందులో వున్న అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ స్పందించి నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారిని తక్షణమే సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పత్రికలలో టీవీలలో నల్గొండ జిల్లా పరువు తీస్తున్న డీఈఓ బిక్షపతి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీకి తొత్తుగా మారి గత ఆరు సంవత్సరాలుగా నల్లగొండ జిల్లా విద్యా వ్యవస్థను అభాస్పాలు చేసి నా నల్గొండ జిల్లా డీఈవో వైఖరి పై తెలంగాణ పాఠశాల డైరెక్టర్ స్పందించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.





# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదలకు వరం

ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

నిడమనూరు ప్రభాతవార్త మే 27



నిడమనూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి మంగళవారం మాట్లాడుతూ ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకము పేదలకు వరం లాగా మారిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదవాడికి అందించేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు. జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో రేషన్ బియ్యం ఒకేసారి ఉచితంగా సన్నబియ్యం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. 90 మంది లబ్ధిదారులకు కళ్యాణి లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మే రెడ్డి వెంకట్ రాహుల్ మాజీ సహకార సంఘం చైర్మన్ , పసులేటి సైదయ్య నాయుడు, నర్సింగ్ విజయ కుమార్ యాదవ్ కొండా శ్రీనివాస్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్ యాదవ్, ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, రాంబాబు నాయుడు, చరక శ్రీను ఉన్నం సత్యనారాయణ , కోట్ల సైదయ్య , అల్లంపల్లి మైసయ్య,యాకూబ్ పాషా, యాదగిరి, కృష్ణ, శంకర్ ఆర్ఐ, సందీప్, అనిల్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు అందుకున్న ఓరుగాల సరిత

హాలియా, ప్రభాతవార్త, మే 27:

హాలియా మున్సిపాలిటీ చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు అందుకున్నారు. ఆదివారం నల్గొండలోని లీఫ్ హోటల్ లో జరిగిన ముగింపు శిక్షణ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు ఆదేశాలతో ఈ అవార్డును లయన్స్ క్లబ్ గవర్నర్ మదన్ మోహన్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ హెడ్ బోర్డు నూనె సుదర్శన్, రీజినల్ సెక్రటరీ కోట్ల సాయి కిరణ్ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఓరుగాల సరిత మాట్లాడుతూ నేటి సమాజానికి తన వంతుగా ఏదైనా చేయాలన్న బాధ్యతతో, పక్క దారి పడుతున్న యువత, విద్యార్థులలో విలువలు పెంపొందించాలన్న తపనతో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ లో బాధ్యతలు తీసుకొని సమాజానికి తన వంతు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తా అన్నారు. తనలాగే ఇంకా ఎంతోమంది



మహిళలు పెద్ద ఎత్తున ట్రైనర్లుగా తయారయ్యి సమాజంలో మార్పుని తీసుకురావాలని కోరారు. మహిళలు ట్రైన్ అయితే ప్రతీ ఇంటి నుండి మార్పు మొదలవుతుందని చెప్పారు. ఇంటికి ఒక ట్రైనర్ ఊరికి ఒక స్పీకర్ అనే ఇంపాక్ట్ నినాదంతో ఈ కార్యక్రమం ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మెంటర్లు, స్పీకర్స్ ట్రైనర్స్ కోట్ల సరిత, కవిత , హర్షిత, గూడూరు అంజిరెడ్డి, గొట్టిముక్కల నరేష్, అద్దు వెంకట్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ, ఎంఈఓ

హాలియా, ప్రభాతవార్త, మే 27:

ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తిలు తెలిపారు. మంగళవారం హాలియాలో తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార జాతలో పాల్గొని మాట్లాడుతూ అంతరాలు లేని సమాజం కోసం ప్రజలందరూ పాటుపడదామని సంకల్పంతో ప్రచార జాత నడిపిస్తున్నామని దీనిని అంత ఆదరిస్తూ ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోరాష్ట్ర బాధ్యులు మంగ, నాగమణి, ధన మూర్తి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వీ.రాజు, జిల్లా కార్యదర్శి కొమర్రాజు సైదులు, అనుముల , తిరుమలగిరి సాగర్ , పెద్దవూర మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతపల్లి రవీందర్, ఎస్ కే సయ్యద్ మియా, కృష్ణ, ఎర్రనగుల సైదులు, సీనియర్ నాయకులు బాణాల వెంకటేశ్వర్రావు, మద్దెల ప్రసాద్ , మన్నెం వెంకటేశ్వర్లు, షర్పుద్దీన్, ప్రశాంత్ కుమార్, పాబుద్దీన్, మచ్చ సునీత, ఓరుగాల సరిత, వీర సింగ్, విజయపాల్ రెడ్డి, బొల్లి గొర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలగిరి మండల ఐ యన్ టీ యూ సి అధ్యక్షులు నియామకం

తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మే 27:



మండల ఐ యన్ టీ యూ సి అధ్యక్షులుగా షేక్ చాంద్ పాషాకు నియామక పత్రం అందజేసిన మాజీ సి ఎల్పీ నేత శ్రీ కుందూరు జానారెడ్డి జిల్లా ఐ యన్ టీ యూ సిఅధ్యక్షులు అంబటి సోమన్న నియామక పత్రం జారీ చేశారు.ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ. తన నియామకానికి సహకరించిన యంపి రఘువీర్,ఎంఎల్ఏ జయవీర్,మరియు తిరుమలగిరి సాగర్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, నియోజకవర్గ ఐ యన్ టీ యూ సిఅధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్, లకు కృతజ్ఞతలు,తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలో కార్మిక సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మైనారిటీ నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు

# ఈపీఎఫ్ అవగాహన సమావేశం

హాలియా, ప్రభాతవార్త, మే 27:

హాలియా పురపాలక సంఘం కమిషనర్ మండడి రామదుర్గారెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భవిష్యనిధి (ఈ పీ ఎఫ్) పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈపీఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఈపీఎఫ్ సిబ్బంది సలీంలు ఉద్యోగ భవిష్య నిధికి సంబంధించి ఉద్యోగి వాటా, సంస్థ వాటా, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు, మరణానంతర లాభాలు మొదలైన అంశాలపై సంపూర్ణ సమాచారం అందించారు. సిబ్బంది నుండి వచ్చిన అనేక సందేహాలకు సమాధానం తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఔట్సోర్సింగ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచారు: జూలకంటి

**మఠంపల్లి మే 27 ప్రభాతవార్త**

కార్పొరేట్ శక్తుల చేతుల్లో మీడియా.. ఉగ్రదాడి కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ వైఫల్యమే.. ప్రధాని పార్లమెంటు సమావేశం ఎందుకు ఏర్పాటు చేయరు.. మావోయిస్టుల మృతదేహాలను బంధువులకు ఇవ్వరా.. దేశంలో నాలుగు మూలస్తంభాలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కేంద్ర పాలకులు బలహీనపరిచారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. పెట్టుబడిదారుల అక్రమదారులతో నిండిపోయిందని,వారికి అనుకూలమైన చట్టాలుచేస్తూ, పార్లమెంట్ వ్యవస్థ మొత్తం వాళ్ళకే ఉపయోగపడుతుందన్నారు. ఎన్నికల వ్యవస్థ పూర్తిగా బ్రష్టు పట్టిందన్నారు,ఐఏఎస్ అధికారులు సైతం అనే కుంభకోణాలకు, అక్రమాలకు పాల్పడుతున్నారు. న్యాయవ్యవస్థ సైతం పట్టాలు తప్పి ప్రజలకు ఉపయోగపడే పద్ధతిలో కాకుండా పోయిందన్నారు. మీడియా మొత్తం కార్పొరేటర్ శక్తుల చేతుల్లో బంది అయిపోయిందన్నారు. ప్రజాస్వామ్యానికి కావలసిన నాలుగు పిల్లర్లు గాడి తప్పి పనిచేస్తున్నాయని మండపడ్డారు. ప్రజలే చైతన్యవంతులై రాజ్యాంగాన్ని,అన్ని సంస్థలను కాపాడుకోవాలని,మోడీ 11 ఏళ్ల పరిపాలనలో సామాన్య అతితరగతి ప్రజలను పేదలను దోచి కేవలం కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకే ఉపయోగపడుతున్నారన్నారు.దేశ ప్రజల దృష్టి మళ్ళించడానికి మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఒకే భాష, ఒకేభాష,ఒకే దేశం,ఒకే మతం,జమిలి ఎన్నికల వంటి వాటిని ముందుకు తీసుకొచ్చి పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు.పహల్గాం ఉగ్రదాడి కేంద్ర ప్రభుత్వ వైఫల్యం మాత్రమే అన్నారు.పర్యాటక కేంద్రాల వద్ద భద్రత ఎందుకు లేదని ప్రశ్నించారు. పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను ఇంతవరకు ఎందుకు పట్టుకోలేదు,ఎక్కడ ఉన్నారు,ఏమైనారాని ప్రశ్నించారు. ఆక్రమిత భూభాగాన్ని వెనక్కి తీసుకోకుండానే ఎందుకు యుద్ధం విరమించినట్లన్నారు,ట్రంప్ చేతుల్లో మోడీ ఇరుక్కుపోయారన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చెప్పాలన్నారు,పార్లమెంటు సభ్యుల కమిటీలు వేసి దేశాలు తిప్పితే ఏంఫలితమని,పార్లమెంటు సమావేశపరిచి దేశ ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని హితవు పలికారు.ప్రతిపక్షాలకు భయపడి పార్లమెంటు సమావేశపరచడం లేదన్నారు.దాడిని సొంత రాజకీయాలకు వాడుకుంటున్నారే తప్ప మరోకటికాదన్నారు. మావోయిస్టులుకాల్పులు విరమించి ప్రభుత్వంతో చర్చలు చేస్తామని చెప్పినా,ప్రభుత్వం కాల్పులు విరమించుకోకుండా మావోయిస్టులను కాల్చిచంపు



తున్నారన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో కాల్చిచంపే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు.చతిస్గడ్ ప్రాంతంలోని గిరిజన,గిరిజనేత రుల సంపద కార్పొరేటర్ శక్తులకు దోచి పెట్టేందుకే ఆప్రాంతాన్ని జల్లుల పడుతున్నారన్నారు.కనీసం కాల్పుల్లో మృతి చెందిన వారి మృతదేహాలను వారి బంధువులకు ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.హింస మంచిది కాదని పోలీస్ బలగాలను వెనక్కి పిలిపించి,శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ ముందుకు వస్తుందని రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని,వ్యవసాయ అధికారులు సైతం రైతులకు కావలసిన అన్ని సూచనలు చేయాలని కోరారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు,జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్,పల్లె వెంకటరెడ్డి,ఎస్ కే యాకూబ్,వట్టెపు సైదులు,దుగ్గి బ్రహ్మం,మండల కార్యదర్శులు మాలోత్ జగన్ బాలునాయక్, పోసనబోయిన హుస్సేన్,శాగంరెడ్డి జగన్మోహన్ రెడ్డి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,సయ్యద్ రన్మియా, పోడిశెట్టి రాము తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు పారదర్శకంగా అందించాలి : సిపిఐ

**గరిడేపల్లి, మే 27, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని, రేషన్ కార్డులను పారదర్శకంగా అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలో అర్హులైన అందరికీ రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డులను అందించాలంటూ మంగళవారం మండల సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ స్రవంతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. భూభారతిలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల లో రెండు సంవత్సరాలు అవుతున్న హామీలు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు అమలు చేయడం లేదని ఆరోపించారు. అమలు చేస్తున్న కొన్ని గ్యారెంటీలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయటంలేదని అన్నారు. ప్రజలకు మాటలు చెప్పి మభ్యపెట్టకుండా అర్హులైన పేదల



అందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వెంటనే ఇచ్చి ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఎడ్ల అంజన్ రెడ్డి, ప్రధాని సైదులు, అంజి, పంగ ఈదయ్య, కొత్తగూడెం మాజీ సర్పంచి హుస్సేన్, అంబటి గోవిందరెడ్డి, పంగ వేణు తదితరులు పాల్గొన్నారు.

# 5వ వార్డులో పారిశుద్ధ్య రహదారుల సమస్యలు పరిష్కరించాలి

**హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త:**

హుజూర్ నగర్ మున్సిపాలిటీ లోని 5వ వార్డ్ పరిధిలోని గ్రీన్ వుడ్ స్కూల్ సమీపంలో కాలనీలో ఇటీవల కురిసిన వర్షాలకు వార్డులో నెలకొన్న పారిశుధ్య సమస్యలు పరిష్కరించి మెరుగుపర చాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షుడు ఎస్ కే మన్సూర్ అలీ జిల్లా అద నపు కలెక్టర్ రాంబాబుకు మున్సిపల్ ఏఈ వినోద్, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ లకు వేరువేరుగా అందించిన వినతి పత్రం లో కోరారు. ఈ విషయంలో మంగళవారం వార్డు పరిశీలనకు వచ్చిన మున్సిపల్ అధికారులకు స్థానికంగా సమస్యలను క్షేత్ర స్థాయిలో తీసుకు వెళ్లి దగ్గరుండి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల కాలనీలో అనేకచోట్ల మురుగు నీరు చేరి దోమలు విపరీతంగా పెరగడంతోపాటు నీరు నిలిచి ఉండి సమీప గృహస్థుల కు దుర్వాసన వస్తుందన్నారు. వర్షం వల్ల రహదారి మొత్తం



గుంతల మయంగా మారటంతో పాటు కంకర తేలి కాలనీ వాసులు నడవడానికి, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. వర్షాల వల్ల వార్డు లో ఉన్న ఖాళీ ప్రదేశాలలో పిచ్చి మొక్క లు, కంప చెట్లు పెరిగాయని వాటిని వెంటనే సిబ్బంది ద్వారా తొలగించాల ని కోరారు. సమస్య విషయంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుకు గతంలో తెలియజేశానని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు స్థానికంగా అధికారులు పర్యటించి కాలనీలో ఉన్న పారిశుద్ధం ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. వారం రోజుల్లో కాలనీ రోడ్లతో పాటు డ్రైనేజీలలో మురుగు వర్షపు నీరు తొలగించి గూనలు వేయడంతోపాటు గుంతలు ఉన్నచోట మట్టిని వేసి రోడ్లు చదును చేస్తామని మున్సిపల్ అధికా రులు తెలిపినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వినోద్, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఇతర మున్సిపల్ అధికారులు, స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మంచినీరు అందించాలని కమిషనర్ కు వినతి

**నేరేడుచర్ల, మే 27, ప్రభాత వార్త:**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని హుజూర్ నగర్ రోడ్డులో పాత రామాలయం నుండి తిరుమల కిరాణం వరకు గత మూడు నెలలుగా తాగునీరు సరఫరా కావడం లేదని త్రాగునీరు అందించాలని ఆ ప్రాంత వాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. తాగునీరు సరఫరా కావడం లేదని సంబంధిత మునిసిపల్ సిబ్బందికి కమిషనర్ దృష్టికి గతంలో తెలిపినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా వెంటనే తాగునీరు సరఫరా చేసి సమస్య పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## ముకుందాపురంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేరేడుచర్ల మే 27 ప్రభాతవార్త:**

ముకుందాపురం పరిసర గ్రామాలలో ఈనెల 28న బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇన్ చార్జిఏఈ పందిరి శ్రీనివాస్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.33/11 కేవీ సబ్ స్టేషన్ ముకుందాపురం పరిధిలో గల 11 కెవి దాచారం ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించుటలో భాగంగా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 31న మందకృష్ణ మాదిగ సన్మాన సభకు తరలిరండి

**హుజూర్‌నగర్ టౌన్, మే 27, ప్రభాతవార్త :**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి రాజ్యాం గ బద్ధంగా సాధించిన మంద కృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వం చేత పద్మశ్రీ అవార్డు పొందిన సంద ర్భంగా ఈనెల 31న వరంగల్ నగరం లో ఎమ్మార్పీ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న సన్మాన సభ ను జయప్రదం చేయాలని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షు లు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ లు పిలుపునిచ్చారు. హుజూర్ నగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహాజన మార్గ దర్శి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్స రాలు గా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతూనే గుండెజబ్బుల తో బాధపడుతున్న చిన్నారుల కు ఆరోగ్య శ్రీ పథకాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు తెచ్చేందుకు కృషి చేసిన గొప్ప నేత అన్నారు. మందకృష్ణ మాదిగ ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ లతో ఎన్నో సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ను పొందడం జరిగిందన్నారు. అవార్డు పొందిన సందర్భంగా పోరాటాల పురిటిగడ్డ గడ్డ ఓరుగల్లు లో ఉద్యమ నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నకు 31న చేస్తున్న భారీ ఎత్తున చేస్తున్న సన్మాన సభకు వేలాది గా మాదిగ సోదరులు తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావే శంలో ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, జిల్లా కన్వీనర్ పందింటి నవీన్ మాదిగ, మాదిగ జర్నలిస్టు జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ మాదిగ, సీనియర్ నాయ కులు ఎడవల్లి చంద్రయ్య, చింతిరాల నాగయ్య,బరిగెల వీరయ్య మాదిగ, తేళ్ల రవి, వెంకటేశ్వర్లు, కోట వీరస్వా మి మాదిగ, గంట బిక్షపతి మాదిగ, బిసి ఉద్యమ నేత, కవి ముషం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు,

## ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలి

**హుజూర్ నగర్ టౌన్, మే 27, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ పట్టణం లో ప్రధాన రహదారిపై ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చిరు వ్యాపారాలు చేసుకోవా లని పట్టణ ఎస్ఐ జి



ముత్తయ్య అన్నారు. మంగళవారం రాత్రి పోలీస్ స్టేషన్లో మెయిన్ రోడ్డు పైన ఉన్న ఫుట్‌పాత్, వీధి చిరు వ్యాపారస్థులకు ట్రాఫిక్ సమస్య విషయంలో కౌన్సిలిం గ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి ముత్తయ్య మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం కల్గించకుండా పాదచారులకు ఇబ్బంది కలగకుండా తమ యొక్క వ్యాపారం చేసుకోవాల ని, రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ తోపుడు బండ్లు, డబ్బా కోట్లు, వీధి వ్యాపారాలు పెట్టవద్దని సూచించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఫుట్ పా త్ దాటి రోడ్డు పైకి రావద్దని వారిని హెచ్చరించారు ట్రాఫిక్ సమస్యకు కారణమ య్యే వారిని, తమ సూచన లు పాటించని వారిపై మునిసిపాలిటీ సహకారంతో చట్టపరమైనచర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

మిర్యాలగూడ, ప్రభాతవార్త:

రైతులు ఆకర్షణీ మైన ప్రకటనలకు మోసపోకుండా విత్తనాల నాణ్యతను, తయారీ కంపెనీల నిర్ధారణ అనంతరమే లైసెన్స్ కలిగిన విక్రయ దారుల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, అలా కాకుండా రైతులను మోసం చేసి నకి లీ విత్తనాలు శాఖా పరమైన చర్యలతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని మిర్యాలగూడ ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు ధీరావత్ సైదా నాయక్ అన్నారు. పట్టణంతో పాటు పలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం విత్తనాల షాపులతోపాటు ఎరువుల షాపులను తనిఖీ రికార్డుల ను పరిశీలించారు. 1, 2వ పట్టణ సీఐ లు మోతీరాం, సోమనర్సయ్య, గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తో కలిసి మాట్లాడుతూ విత్తనాల, ఎరువుల విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలను పాటించే రికార్డులు నిర్వహించడంతోపాటు నకిలీ విత్తనాల నిర్మూలనకు సహకరించాలన్నారు. విక్రయదారులు నిర్ధారిత రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ నిల్వల, విక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలన్నారు. నకిలీ



విత్తనాల విక్రయాలపై రైతులు అవగాహన కలిగి ఉండటంతో పాటు ఆకర్షణీయమైన ప్రకటనలతో మోసపోకుండా పూర్తి సమాచారంతో విత్తనాలను కొనుగోలు చేసి పంటకాలం పూర్తయ్యే వరకు వాటికి సంబంధించిన బిల్లులను భద్ర పరచుకోవాలన్నారు.

## క్షయ రహిత సమాజం కొరకు కృషి చేయాలి

తిప్పర్తి, ప్రభాతవార్త:

ముందస్తు అవగాహనతో అంటువ్యాధి అయిన క్షయ నిర్మూలనతో క్షయ రహి త సమాజం కొరకు అందరు కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ మా లోత్ సంజయ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వందరోజుల క్షయ క్యాంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఇంటింటికి తిరిగి క్షయ పరీక్షలు నిర్వహించాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణకు దగ్గు ఒకటే లక్షణం కాదని ఛాతీలో నొప్పి, చెమట తోకూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, అలసట, నీరసం, గతంలో ఉన్న ఆరోగ్య సమస్యలతో బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు రావడం, శరీరంలో ఏ భాగంలోనైనా వాపు రావడం తదితర లక్షణాలు ఉన్నవారు వెంటనే క్షయ పరీక్ష లు చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధి వ్యాప్తి, నివారణ పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పుట్ట గోపాల్ రెడ్డి, కమలమ్మ క్షయ పర్యవేక్షకులు నాగిరెడ్డి, సబ్ యూనిట్ అధికారి వాసుదేవ రెడ్డి, సిబ్బంది నూర్జహాన్, యాదమ్మ, గౌతమి, హైమావతి లెల్లెందుల నళి నీ కాంత్ తదితరులున్నారు



# విద్యుత్ మెటీరియల్ వెంటనే పంపిణీ చేయాలి

మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త

వ్యవసాయానికి అవసరమైన మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు మంజూరైనప్పటికీ విద్యుత్ సామాగ్రి అందించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని. తక్షణమే విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సీజన్లో వ్యవసాయానికి మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు అవసరం ఉందని రైతులు డీడీలు కట్టి ఎదురు చూస్తున్నారని గత యాసంగి సీజన్ పూర్తయి ఇప్పుడు వానకాలం సీజన్ మొదలైందని అన్నారు. ఇప్పటివరకు విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు బిగించలేదని ఆరోపించారు. ముఖ్యంగా నల్గొండ స్టోర్లో విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. డీడీలు కట్టి, శాంక్షన్, వర్క్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ మెటీరియల్ లేక విద్యుత్ పనులు ప్రారంభం కావడం లేదని ఇదేమిటని అధికారుల ప్రశ్నిస్తే కాంట్రాక్టర్లకు అడగాలని సూచిస్తున్నారని, కాంట్రాక్టర్లను అడిగితే మెటీరియల్ ఇవ్వడం లేదని సమాధానం చెప్తున్నారన్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఓఆర్సి కింద దరఖాస్తు చేసుకున్న పోల్స్



ఇవ్వడం లేదని చెప్పారు. తక్షణమే విద్యుత్ మెటీరియల్ అందించి రైతులకు కరెంట్ ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం డి ఈ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, నాయకులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి గోవర్ధన సైదమ్మ కొన్ రెడ్డి వెంకట్ రెడ్డి, కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, నాగులు హుస్సేన్, చౌగాని వెంకన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిలక ప్రవీణ్ పై చర్యలు తీసుకోవాలి

## జమాతే ఉలేమా ఏ హింద్

మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త

చిలక ప్రవీణ్ పై చర్యలు తీసుకోవాలని జమాతే ఉలేమా ఏ హింద్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మంగళవారం మోలానా వలీ ఉల్లా ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో, డీ ఎస్పీ కార్యాలయాలలో వినతిపత్రాలు సమర్పిం చి మాట్లాడారు. ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అ లైహి వసల్లంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ యూ ట్యూబ్ లో ప్రసారం చేసి ముస్లింల మనోభావాలను దెబ్బ తీసిన చిలకా ప్రవీణ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని, తక్షణమే యు న్యూస్ యూ ట్యూబ్ చానల్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ ఉమర్ అఖిల్, ముఫ్తీ సలీం, ముఫ్తీ నజ్ముద్దీన్, మోలానా అబ్దుల్ మన్నాన్, మోలానా అతాఉర్రహమాన్, ఎఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్, బిఎంపి పట్టణ అధ్యక్షుడు మొహసిన్, మర్కజ్ పాషా తదితరులు పాల్గొన్నారు



## మిర్యాలగూడ వార్త

## జానపద గాయని మోనికకు పలువురి అభినందనలు

మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆది మల్ల మోనిక సంజీవ దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో బుధవారం నుండి ప్రారంభమై ఆటపాట ఎపిసోడ్2 ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జానపద రంగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతూ మోనిక కాలాలపై తనకున్న మక్కువతో తెలంగాణ జానపద గాయనిగా వివిధ ఈవెంట్లతోపాటు సినిమా పాటలు ఆలపిస్తూ మంచి గుర్తింపు పొందినట్లు తెలిపారు. టెలివిజన్ కార్యక్రమాల్లో ప్రచారం అవుతున్న వివిధ కళా ప్రదర్శనలో తమ నైపుణ్యం ప్రదర్శించి గతంలో మధుప్రియ నిర్వహించిన బతుకు బాట కార్యక్రమంలో కూడా ఎంపికైనట్లు తెలిపారు. మంచి గాయనిగా గుర్తింపు పొందాలనే లక్ష్యంతో దూరదర్శన్ ఆటపాట కార్యక్రమంలో ఆమె ఎంపిక పట్ల పలువురు కళాకారులు, కళావేదిక సభ్యులు అభినందించారు.



## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

తిప్పర్తి, ప్రభాతవార్త:

మండలంలో నీలాయి గూడెం విద్యుత్ ఉపకేంద్రం నందు ఈనెల 28న మరమత్తు పనులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ ఏఈ అ దావత్ బాలు తెలిపారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని నీలాయి గూడెం, అంజనపల్లి, ఘంటారావ్ క్యాంప్ గ్రామాలకు పరిధిలోని గృహ, వాణిజ్య, పరిశ్రమల విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గుర్తించి అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందచేత

మాడుగులపల్లి, మే 27 ప్రభాతవార్త



మండలంలోని, పూసలపాడు గ్రామానికి చెందిన జొన్నలగడ్డ పిచ్చమ్మ గత కొంత కాలంగ అనరోగ్యంతో బాధపడుతు ఆసుపత్రి లో చికిత్స పొంది, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకోగ, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి సహకారం తో, 36000 రూపాయల చెక్కు మంజూరి కాగ, మంగళవారం నాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు చేపూరి సత్య నారాయణ చేతుల మీదుగా అందచేశారు. వారి వెంట పాల్వాయి సైదిరెడ్డి, పొలగాని రమేష్, పొలగాని యాదగిరి, రొండి వెంకన్న, మాలి సంతోష్ రెడ్డి, దైద కృష్ణ, బుడిగ నాగయ్య, బుడిగ సైదులు మొదలగువారున్నారు.

# మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారులు

హుజూర్‌నగర్ టౌన్,మే27,ప్రభాతవార్త:



భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ల ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కార్యక్ర మాల సమీక్ష ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారులు హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీనీ సందర్శించి మార్కెట్లో అవసరమైన గోదాములతో పాటు, పరిష్కరించవలసిన సమస్య లను పరిశీలించి అభివృద్ధికి అవసర మైన వివిధ రకాల అభివృద్ధి కార్యక్ర మాల పనులను గుర్తించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ అధికారులు మాట్లాడు తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటిపారుదల పౌరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కొన్ని రోజుల క్రితం హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం తో అభివృద్ధికై నిర్వహించి న మార్కెట్ కమిటీ పాలకవర్గం కోరిన నూతన గోదాములు, పశువుల సంత ఏర్పాటు, అంతర్గత రహదారులు మార్కెట్ పరిధిలో వున్న ఇతర మండలాల్లో ఏర్పాటు చేయాల్సి న నూతన గోదాముల స్థల పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు సంబంధించి మంత్రి ఆదేశాల అను సారం క్షేత్రస్థాయిలో అవసరమైన నిధుల కొరకు ప్రతిపాద నలు సిద్ధం చేసి నిధులు మంజూరు కాగానే అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మం లో రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ సంచాలకులు జి.లక్ష్మి బాయి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.లక్ష్మణ్ గౌడ్, మార్కెటింగ్ శాఖ వరంగల్ జాయింట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్, మార్కెటింగ్ నల్గొండ డి ఈ ఈ రవీంద ర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ ముఖ్ రాధిక అరుణ్ కుమార్, మార్కె ట్ కమిటీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో మౌళిక వసతులపై సందర్శించిన డైరెక్టర్ లక్ష్మీబాయి

నేరేడుచర్ల,మే27,ప్రభాతవార్త:



నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో మౌలిక వసతుల కల్పనపై మంగళవారం డైరెక్టర్ ఆఫ్‌మార్కెటింగ్ జి లక్ష్మీబాయి సందర్శించారు, ఈనెల25న హైదరాబాదులో మార్కెట్ యార్డులో మౌలిక వసతులపై భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించగా యార్డును సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించగా నేడు సందర్శించారు. మార్కెట్ యార్డులో బోర్ వెల్, టవర్ లైట్లు, విద్యుద్దీకరణ, విద్యుత్ దీపాలు విద్యుత్ స్తంభాల ఏర్పాటు సీసీ రోడ్డు ప్లాట్ ఫారం, కార్యాలయ భవనం పై ఫర్నిచర్ తో కూడిన చైర్మన్ చాంబర్ నిర్మాణాలపై సందర్శించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శ్రీ వి శ్రీనివాస్, సూపరింటెండెంట్ ఇంజనీర్ మార్కెటింగ్ శాఖ ఆర్ లక్ష్మణ్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్, వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి ,జిల్లా మార్కెటింగ్ అధికారి కే నాగేంద్ర శర్మ, మార్కెట్ కార్యదర్శి టి. సన్నీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సహకార సంఘం రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



హుజూర్ నగర్ టౌన్, మే 27, ప్రభాతవార్త :

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రాథమికవ్యవసాయ సహకారసంఘం ద్వారా అందిస్తున్న స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ అన్నారు. మంగళవారం దీర్ఘకాలిక రుణాలను లబ్ధిదారులు జక్కుల నాగరాజు కు గొర్రెల పెంపకం కొరకు రూ 8 లక్షలు, మట్టపల్లి శైలజ కు డైరీ ఫార్మ్ నిర్వహణ కోసం రూ4లక్షల 50 వేల చెక్కులను సంఘం డైరెక్టర్లతో కలిసి ఆయన అంద జేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ద్వారా వస్తున్న రుణాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఉపాధి కల్పించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు కంచర్ల మధుసూదన్ రెడ్డి, గోసుల శ్రీను, దుగ్గి బ్రహ్మం, కందులపద్మ, భూక్య లచ్చిరాం నాయక్, రాయల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నరేం దర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీ విజేతలకు బహుమతులు

హుజూర్‌నగర్ టౌన్, మే 27, ప్రభాతవార్త:

పట్టణంలోని వి వి యం పాఠశాలలో శాంతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ ఉచిత వాలీబాల్, కబడ్డీ బాల బాలికల స్నేహపూర్వక పోటీలు మంగళవారం నిర్వహించారు. క్రీడా పోటీలను వీవీయం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ గాలి సుందరి, శాంతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు చందా సుధాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భూలోక రావు, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ బోర్డ్ కన్వీనర్ చంద్ర మోహన్ గౌడ్ లు ప్రారంభించారు జిల్లాలోని మఠంపల్లి, కొమరబండ గుడిబండ, హుజూర్ నగర్ మిర్యాలగూడెం ల లో నిర్వహిం చిన సమ్మర్ ఉచిత వాలీ బాల్ క్యాంప్ ల లో శిక్షణ పొందిన విద్యార్థులు ఈ స్నేహ పూర్వక పోటీ లో పాల్గొన్నారు. పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థుల కు బహుమతులను నిర్వాహ కులు అందజేశారు. ఈ కార్యక్ర మం లో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సూర్యా పేట జిల్లా సీనియర్ పిడి విశ్వజ్ఞాచారి ఏడు కొండలు, పార్వతి, ముక్కంటి, బాల్ రెడ్డి, కదిర బ్రహ్మ రెడ్డి, దేవిశెట్టి రవి కలకండ ప్రదీప్ శ్రీనివాస్ రెడ్డి, వల్లపుదాసు మైసయ్య గౌడ్ లు పాల్గొన్నారు .

## అమావాస్య అన్నదానం

నేరేడుచర్ల ,మే 27, ప్రభాతవార్త :



నేరేడుచర్లలో మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలోఅమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 500 మంది బాటసారులకు అన్నదానం చేశారు. అన్నదానానికి సహకరించిన దాతలకు కమిటీ కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాచకొండశ్రీనివాసరావు, కందిబండశ్రీనివాసరావు, ఊటుకూరి నటరాజు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, జులురి అశోక్, గుండా సత్యనారయణ , పాల్వాయి కృష్ణమూర్తి, చెరుకురాము, గరిణె వెంకన్న, రాచకొండ శ్రీను, రాచకొండ రవి, కట్టమూరి మధు, పాల్వాయి గోపాలకృష్ణ, పయిడిమర్రి వాసు, మాశెట్టి సైదయ్య , రేపాల మహంతు సాయి, నిలా రాంముర్తి, బోడ్డు నాగేశ్వరావు, కామేశ్వరావు, కందిబండసైదయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి, వాసవి వనిత క్లబ్ అన్నదానం

350 మందికి అమావాస్య అన్నదానం

హుజూర్ నగర్ టౌన్, మే 27, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ హుజుర్ నగర్ వాసవి, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల సంయుక్త ఆధ్వర్యం లో మంగళవారం అమావాస్య సందర్భంగా దాతల సహకారం తో 350 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీరాణి లు మాట్లాడుతూ వాసవిక్లబ్ సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అమావాస్య రోజు న పేదలకు, స్థానిక ప్రజలకు అన్నదానం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్సీ రామనరేష్ ,వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి వీర వల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, వాసవి వనిత క్లబ్ కార్యదర్శి త్రిపుర శెట్టి ప్రవళిక హరీష్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, దాస నాగేశ్వరావు, మట్టపల్లి శ్రీమన్నారాయణ, గెల్ల కొండల రావు బూరుగు శ్రీనివా సరావు, స్వామి గోపి, గుడిపాటి ప్రవీణ్ కనుమర్లపూడి హను మంతరావు, కంది బండ గోపాల్ ఊటుకూరు బాలాజీ, రాజేశ్వరి, చల్లా నిత్య శ్రీ, చిల్లంచర్ల గీతాఆనంద్, అరుణ, భూపతి వర లక్ష్మి, చేపూరి పావని, సోమి శెట్టి స్రవంతి, మణి, అపర్ణ మోనిక తదితరులు పాల్గొన్నారు.




## పచ్చిరొట్టె ఎరువులు తో భూసారం పెరిగి రైతుకు అధిక లాభాలు

మండల వ్యవసాయఅధికారి రాయిరాల స్వర్ణ

హుజూర్‌నగర్‌రూరల్,మే27,ప్రభాతవార్త:



హుజూర్‌నగర్ మండలంలోని రైతులకు పచ్చిరొట్టె ఎరువుల విత్తనాలు జీలుగులు సబ్సిడీ పై పంపిణీ చేస్తున్నట్లు హుజూర్‌నగర్ మండల వ్యవసాయఅధికారి రాయిరాల స్వర్ణ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 30 కేజీల బస్తా సబ్సిడీ పై పంపిణీ రు2138 లకు రైతులకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రసాయన మందుల వాడకం వలన భూసారం తగ్గటంతో పాటు పంటదిగుబడి కూడా తగ్గుతుందని రసాయ నిక ఎరువుల ను వాడకుండా పచ్చిరొట్టె ఎరువుల ద్వారా ఆదిక దిగుబడి తో రైతులు లాభాలు పొందవచ్చని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ రూరల్,మే27,ప్రభాతవార్త:

ముత్యాలనగర్ 220 కేవి సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నందున మండలంలోని బూరుగడ్డ, గోపాలపురం, కరక్కాయల గూడెం, మర్రిగూడెం, లక్కవరం, లింగగిరి, హుజూర్‌నగర్‌టౌన్, మాధవ రాయిని గూడెం గ్రామాల పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

## వ్యవసాయవిస్తరణ అధికారిగా సంధ్య

నేరేడుచర్ల ,మే 27, ప్రభాతవార్త:



నేరేడుచర్ల మండలం కల్లూరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా పి. సంధ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేసిన త్రివేణి మఠంపల్లి మండలానికి బదిలి కాగా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా విధుల నిర్వహిస్తున్న సంధ్య ఇక్కడకు బదిలి పై వచ్చి పదవి బాధ్యతలు చేపట్టారు. కల్లూరు క్లస్టర్ పరిధిలోని రైతులు ఏదైనా సమాచారం కావాలంటే 9390786433 నెంబర్ ను సంప్రదించాలని వ్యవసాయ అధికారి జావేద్ తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన మోతిలాల్

పాలకీడు మే 27 ప్రభాతవార్త:



పాలకీడు మండలంజాన్ పహాడ్ దర్గా వద్ద అగ్నికి ఆహుతైన దుకాణదారులను, చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకుంటుందని మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ అన్నారు. మంగళవారం బాధితులను కలిసి పరామర్శించి స్వయంగా ఆర్థిక సహాయం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూజా సామాగ్రి మొత్తం దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లడం విచారకరమన్నారు, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని సంఘటన స్థలం నుండే జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. ఇదే విషయమై రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. తక్షణ సహాయం క్రింద స్వయంగా బాధితులు ఎస్ కే భాష , ఎస్.కె అబ్దుల్ రహమాన్, బానోతు సైదాలకు ఒక్కొక్కరికి రూ 5 వేలు, సపావత్ నంద కు రూ 3 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో నీమా నాయక్, షరీఫ్, బుల్లబ్బాయి, రాము శోభన్, ప్రేమ్ కుమార్, శ్రీను, కిషన్, నాగేందర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి

## 30న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి



*రాజాపేట మే 27 ప్రభాతవార్త*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలనీ, పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని, రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. మంగళవారం రాజపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. ఉపాధి హామీలో కొత్త కొత్త జీవోలు, రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ఉన్న ఇవ్వడంలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో పని దగ్గర త్రాగునీరు, నీడకు టెంట్, మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించి నట్లే ఇప్పుడు కూడా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టంలో ఉన్నట్టు సమ్మర్ అలవెన్సు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు ఇవ్వాలని కోరారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మనెంట్ చేసి జీతాలు పెంచాలి నర్సింహ కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ వాచర్లను, సీనియర్ మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, అర్హత ఉంటే ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు. సంవత్సరం మొత్తం పనులు కల్పించాని అన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు, చనిపోతే 10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాని కోరుతూ ఈనెల 30న జరిగే ధర్నాకు ఉపాధి హామీ కూలీలు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఇంకా ఈ కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కటికల రామచంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ దంబడి కనకమ్మ, ఉపాధి హామీ కార్మికులు జాప మల్లేశం, ఎర్వ సబిత, బోనాల బాలలక్ష్మి త్రి, కోడేల పద్మ, ముచ్చనపల్లి మోనిక, కటిక సంధ్య, జాప కృప , బొల్లు కవిత, బోనాల పద్మ, బోనాల అండాలు, వెంకటేష్, ఎర్ల బాల్ రెడ్డి, జాప అనీల్, నాగమణి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ఉన్నప్పుడు పనిచేయని బీఆర్ఎస్ కోల్పోయిన తర్వాత గుర్తుకు రావడం సిగ్గుచేటు



*రాజాపేట, మే 27 ప్రభాతవార్త*

తాగునీటి జలాల విషయంలో అధికారంలో 10 సంవత్సరాల కాలం పాటు ఉన్న టిఆర్ఎస్ గద్దె దిగిన తర్వాత గుర్తుకు రావడం సిగ్గుచేటని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ విమర్శించారు. రాజపేట మండల కేంద్రంలో రాజపేట మండలం అభివృద్ధి కొరకు గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీలో ఉండి సాగు జలాలు రైతులను పట్టించుకో ని వాళ్ల ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత అన్ని గుర్తుకొస్తున్నాయన్నారు. ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య సాగునీరు పైన అభివృద్ధి విషయంలో ప్రతిరోజు ప్రజలతో మమేకమై అనేక సంక్షేమ పథకాలు రాజపేట మండలానికి, నియోజకవర్గానికి అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసారని, సన్న వడ్లకు బోనస్ కాంట వద్ద తరుగు లేకుండా రైతుల అకౌంట్లో ఇప్పటికే డబ్బులు జమ చేయడమైందన్నారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ శక్తి పథకాలు పెన్షన్స్ త్వరలోనే అమలు అవుతున్నాయని, అధికారులు పంపిణీకి సిద్ధం చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అన్ని చూసి ఓర్వలేదన్నారు. ఎమ్మెల్యే పై స్థాయి మరచి విమర్శలు చేయడం మానుకోవాలని, రాబోయే రోజుల్లో ప్రజా పాలన లో అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందుతాయని ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట నాయకులు ఆడెపు లక్ష్మీ నారాయణ, ఆడెపు శ్రీశైలం, సీనియర్ నాయకులు కేదార్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు ఐరేణి నవీన్ కుమార్ రేగు సిద్దులు పుల్లంగారు పోచయ్య యూత్ అధ్యక్షుడు పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దత్తాయిపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



*తుర్కపల్లి, మే 27 ప్రభాతవార్త*

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా మాట్లాడుతూ అవసరాల మేరకే రసాయనాలను వినియోగించాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చును తగ్గించాలని, రసీదులను భద్రపరచాలని, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందాలని, చెట్లను పెంచాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ రామరాజు, వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ ఉద్యాన శాఖ విభాగము సహాయ ఆచార్యులు డాక్టర్ చైతన్య, డాక్టర్ సిహెచ్ రమ్యశ్రీ, చంద్రహాస్ ,ప్రణతి, ఏఈఓ లు జెస్సి, తిరుమలరావు, గ్రామ రైతులు నరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, ధూప్ సింగ్ ,మాధవయ్య, రాజయ్య

## బీరప్ప జాతరలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

*రాజాపేట మే 27 ప్రభాతవార్త*

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో జరుగుతున్న బీరప్పస్వామి, కామావతిదేవి, చౌడలమ్మ దేవతల పండుగకు మంగళవారం భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి. అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై దేవతలను దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కానుగంటి. శ్రీనివాస్ రెడ్డి,కాదూరి. అచ్చయ్య,మాజీ మండల అధ్యక్షులు, తాజా మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, సీనియర్ నాయకుడు చల్లూరు తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు, ఉప్పింతల రాజు,గంగు జలంధర్ రెడ్డి నాయకులు పోతరాజు శేఖర్,షోషల్ మీడియా మండల కన్వీనర్ కొల్లూరి రమేష్,,సార్ల రాధకృష్ణ గుజ్జుక సందీప్ తదితరులు పాల్గొన్నారు. కుల పెద్దలు మీస బాలయ్య, మీస కృష్ణ లు సన్మానించారు.

# యాదగిరి గుట్ట వార్త



## పొద్దటూరి కుటుంబ సభ్యుల అన్నదానం



*రాజాపేట, మే 27 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని రఘునాథపురం రాజపేట గ్రామాలలో ఆర్యవైశ్యులు ప్రతినెల నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాల సేవలు అభినందనీయమని పలువురు ప్రశంసించారు. రఘునాథపురంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమావాస్య సందర్భంగా భువనగిరికి చెందిన పొద్దటూరి రాజేశ్వర్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి నాగమణి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహణ పట్ల పాల్గొన్నవారు ఆర్యవైశ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, నాళ్ల శేఖర్, రావి శంకర్, పారుపల్లి సత్యనారాయణ, పెద్ది సంతోష్ కుమార్, గంగిశెట్టి రాజు, ఇమ్మడి నర్సింలు, ఇమ్మడి శ్రీనివాసులు, పుల్లూరు శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద పట్టణ శాఖ అధ్యక్షులు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.

## గుంటి మధుసూదన్ రెడ్డి అరెస్ట్

*రాజాపేట, మే 27 ప్రభాతవార్త*



రాష్ట్ర తాజా మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డిని మంగళవారం ఉదయం రాజపేట పోలీసులు అరెస్టు చేశారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల మంజూరి కోసం ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి ప్రజావేదిక లో పాల్గొనేందుకు వెళ్లేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు అరెస్టు చేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు వెయ్యి మంది సర్పంచులను అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. పెండింగ్ బిల్లులు 1503 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు ప్రభుత్వం చెప్పిన విషయం అబద్ధమని మధుసూదన్ రెడ్డి చెప్పారు. మధుసూదన్ రెడ్డి అరెస్టును ఖండిస్తూ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, నరసాపురం మాజీ సర్పంచి నాగిర్తి గోపి, భాస్కర్, సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం తదితరులు మద్దతు పలికారు.

## నెహ్రూ వర్ధంతి

*రాజపేట, మే 27 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద మంగళవారం భారత దేశ మొదటి ప్రధాని నెహ్రు వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ నెహ్రు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీశైలం, నమిల కేదారి గౌడ్, పొట్టబతిని వెంకటేశం, రేగు సిద్ధులు, పుల్లంగారి పోచయ్య, గోలనుకొండ బిక్షపతి ఉన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ - నాగారం సీఐ రఘువీర్ రెడ్డి

**-విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి.**

**-గుర్తింపు పొందిన కంపెనీ ప్యాకింగ్, లేబుల్ తనిఖీ చేసుకోవాలి.**

**-రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం విత్తన సంస్థల, డీలర్ల బాధ్యత.**

నాగారం,ప్రభాతవార్త: నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దు, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు సిద్ధమౌతున్నారు, నియోజకవర్గం లోని అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలి, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని నాగారం సీఐ రఘువీర్ రెడ్డి కోరారు, సంబంధిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నిర్మూలనకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగినది. ఆరుగాలం కష్టపడే రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉన్నది, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి ఆయన అన్నారు.రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తాము, మరియు పిడి యాక్ట్ తప్పదు, షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. తుంగతుర్తి నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జనగాం మహబూబాబాద్ జిల్లాలకు సరిహద్దు ప్రాంతానికి సరిహద్దుగా ఉన్నది అదే కాకుండా ఇక్కడికి ఆంధ్ర ప్రాంతం నుంచి కూడా వచ్చి ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది, ముందస్తు అధికారులు, తనిఖీలు చేసి రైతులకు మరియు డీలర్స్ కు అవగాహన కల్పించి , సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని సిఐ అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని ఆయన ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచు కోవాలి, లేబుళ్ళు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొను గోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిది అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరినారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి అని కోరినారు.



# నూతన పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి -కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నూతన పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు వెంటనే మంజూరి చెయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారంనాడు కలెక్టర్ మీటింగ్ హాల్ లో జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ ,టి.జి.ఐపాస్ కమిటీ కలెక్టర్ అధ్యక్షతన పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ పరిశ్రమలకు సంబంధించిన అనుమతుల గురించి సమీక్షించడం జరిగింధి. అలాగే వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను సకాలంలో అనుమతులు జారీ చేయవలసిందిగా కలెక్టర్ సూచించారు.టీ ప్రైడ్ పథకం కింద 80 వాహనములకు రాయితీ మంజూరు చేయడం జరిగిందని, నిరుద్యోగులకి ఉపాధి కల్పించడానికి డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజి ఒఫ్ తెలంగాణ (డి ఈ ఈటి) పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది.నిరుద్యోగులు డి ఈ ఈటిమొబైల్ అప్ ద్వారా రిజిస్టర్ చేస్కుంటే, రాష్ట్రంలోని ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశం కలుగు తుందని కలెక్టర్ తెలిపారు. జాబ్ అలెర్ట్స్, హెచ్. ఆర్ లతో చాట్, ఇంటర్వ్యూలు వంటి ఉపయోగకరమైన ఫీచర్లను ఉపయోగించు కోవచ్చుని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం అమలుకు ఉన్న పంచాయతీ సెక్రెటరీ లాగిన్ ఇబ్బంధులను క్లియర్ చేయవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సి.టి.ఓ. బి. యాదగిరి , ఎల్.డి.ఎం. బాపూజీ , డి.టి.డి.ఓ. కే. శంకర్, ఈ.డి. ఎస్సి కార్పొరేషన్ ఎల్. శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ధాన్యం కాంటా వేసిన బస్తాలను మిల్లులకి వేగవంతంగా తరలించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా తేజస్ నంద్ లాల్ పవార్ జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం లోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని అలాగే తిమ్మాపురం 1 ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లారీలను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రాలకి పంపుతామని నేటి సాయంత్రం లోపు కాంటా వేసిన బస్తాలను మిల్లులకి తరలించాలని సూచించారు.ఆకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలని తెలిపారు.ఆయా కేంద్రాలలో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు.జాజి రెడ్డిగూడెం మండల కేంద్రం ఐకెపి నుండి 8000 క్వింటాలు, తిమ్మాపురం 1 నుండి 16950 క్వింటాలు ధాన్యం మిల్లులకి ఎగుమతి చేయటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై కార్పొరేషన్ డియం ప్రసాద్, తహసీల్దార్ యాదగిరి, ఎంపిడిఒ గోపి, సంఘం సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులను రాష్ట్రప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

తుంగతుర్తి. మే 27. ప్రభాతవార్త:

సర్పంచుల పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తాజా గిరిజన మాజీ సర్పంచులు లాకావత్ యాకు నాయక్, గుగులోతు వీరోజీలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం కమిటీ పిలుపుమేరకు ప్రజావాణిలో సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసేందుకు వెళ్తుండగా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన నడుస్తున్నదని అన్నారు. ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేయడం కూడా ఒక పాపం అయిపోయిందని మండిపడ్డారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందించాలని వెళ్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పెండింగ్ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# త్రిమూర్తులు గల మూడు చెట్లకు పూజలు



సూర్యాపేట టౌన్,మే 27,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల సాయిబాబా దేవాలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా త్రిమూర్తులు గల చెట్లకు భక్తులు పూజలు నిర్వహించారు. రావి చెట్టు,వేప చెట్టు, మేడి చెట్ల చుట్టూ 21 ప్రదక్షిణలు చేసి రాగి చెంబుతో నీళ్ల పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గంగా పార్వతి సహిత శివ సాయి దేవాలయంలో శివునికి అన్నాభిషేకం చేసి పూలతో అలంకరించారు. అనంతరం గోశాలలోని గోవులకు మహిళలు పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో ట్రస్టు సభ్యులు, అర్చకులు విశ్వేశ్వర శర్మ, గంగాధర్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపూరి సోమన్నకు ఘనంగా సన్మానం



తిరుమలగిరి మే 27 ప్రభాతవార్త

నియోజకవర్గంలో జైభీమ్ జాతర సందర్భంగా తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన ప్రముఖ గాయకుడు ప్రజాయుద్ధనౌక ఏపూరి సోమన్నను సోమవారం ఎంపీ మల్లు రవి ఘనంగా సన్మానించారు. సోమన్నకు రూ.లక్ష నగదు, ప్రశంసపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో ఏపూరి సోమన్న పాటలు అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరిచాయని తెలిపారు. ఇలాంటి గాయకుడు మన తెలంగాణ రాష్ట్రంలో ఉండడం ఎంతో ఆనందమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏపూరి సోమన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నన్ను గుర్తించి ఈ పురస్కారం అందజేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# మందుల సామేల్ కు మంత్రి పదవి ఇవ్వాలి

నూతనకల్,మే27 ప్రభాతవార్త:

జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు మంత్రి పదవి ఇవ్వాలని తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు మాజీ ఎంపీటీసీ నకిరేకంటి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా భారీ మెజారిటీతో గెలుపొందిన,మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామేల్ కు మంత్రి పదవి తప్పకుండా ఇవ్వాలని వారు అధిష్టానాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ,జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మరికంటి అంబేద్కర్, తాళ్ల సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు వల్స లింగయ్య, మాజీ ఎంపీటీసీ మట్టిపల్లి గంగయ్య,సీనియర్ నాయకులు ఆసి రెడ్డి,కందుకూరి శ్రీకాంత్, బత్తుల మల్లయ్య,బత్తుల శ్రవణ్ కుమార్,సురేష్,వీరబాబు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న సైనికునికి సన్మానం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని స్వగ్రామానికి వచ్చిన సైనికునికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.వెల్జిపూర్ గ్రామానికి చెందిన గొల్లకోమటి అనిల్ కుమార్ యాదవ్ ను మంగళ వారం శాలువాతో సత్కరించారు. ఇండియా పాక్ పై జరిపిన ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండ వెంకటేశం,గొల్లకోమటి శంకర్ యాదవ్, బొల్లారం పరుశరాములు,కంకణాల నరేష్ రెడ్డి,సోనవేని పరుశరాములు,సోమిరెడ్డి అనిల్ రెడ్డి,గుండ బాబు, బోదాసు శ్రీనివాస్, జక్కుల తిరుపతి పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు ఉచిత శిక్షణ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఉన్నతి ఫౌండేషన్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా గురుకుల పాఠశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఇమాంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. పద్మ తెలిపారు. పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న పూర్వ విద్యార్థులకు గురుకుల సొసైటీ నుంచి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 25 సంవత్సరాల లోపు ఉన్న గురుకుల పూర్వ విద్యార్థులు అర్హులని తెలిపారు. పూర్వ విద్యార్థులంతా ఇమాంపేట గురుకుల పాఠశాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# త్వరలో రాష్ట్ర స్థాయిలో రేషన్ డీలర్ల బహిరంగ సభ

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం దిశగా నిరంతర కృషి

### గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్‌రెడ్డి

*యాదగిరిగుట్ట, మే 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ రేషన్ దుకాణాల డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, పటాన్‌చెర్వు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం యాదగిరిగుట్టలో మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రేషన్ డీలర్ల ప్రధాన సమస్యలపై ఇటీవల పటాన్‌చెర్వులో జరిగిన ప్రత్యేక సమావేశంలో సుదీర్ఘంగా చర్చించామని, గత రెండు పర్యాయాలు డీలర్ల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. జూన్, జులై మాసాల్లో సిఎం రేవంత్‌రెడ్డితో సమయం తీసుకుని హైద్రాబాద్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఎజెండాలో పెట్టిన విధంగా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతున్నామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లు న్యాయబద్ధంగా నిత్యవసర సరుకులను లబ్ధిదారులకు అందజేడయంతో దేశంలోనే ఉత్తమ గుర్తింపు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు దక్కిందన్నారు. నేడు ఈ-పాస్ యంత్రాలతో ప్రజా పంపిణీ వ్యవస్థ జవాబుదారిగా పనిచేస్తూ ప్రభుత్వంకు ఉత్తమ పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తుందన్నారు. కానీ రేషన్ డీలర్లకు చాలీ చాలని కమిషన్‌తో జీవనం సాగించడం కష్టమౌతుందని, గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా రూ.5 వేల గౌరవ వేతనం, క్వింటాకు రూ.300 కమీషన్ లేదా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ప్రతి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద వే బ్రిడ్జీలను ఏర్పాటు చేసి డీలర్లకు వంద శాతం తూకాలతో కూడిన బియ్యంను అందించేలా ప్రభుత్వం కాంటాలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని మూడు నెలల కోటాను జూన్ మాసంలో పంపిణీ చేసేందుకు డీలర్లు సిద్దంగా ఉన్నారరన్నారు. గోదాములకు దూరంగా ఉన్న గ్రామాల డీలర్లు గోదాంకు వచ్చేందుకు సమయభారం అవుతున్న దృష్ట్యా ప్రత్యేక పరిస్థితులను పరిగణలోకి తీసుకుని గోదాముల్లో డీలర్ తంబ్ తీయడంతో పాటు రేషన్ షాపుల్లో కాంటాకు, ఈ-పాస్ మిషన్‌కు బ్లూ టూత్ కనెక్షన్ తీసివేయాలన్నారు. బ్లూటూత్ ఉంటే ఒక్కో కార్డు దారుడికి రేషన్ బియ్యం ఇవ్వడం మూడు సార్లు కొట్టాల్సి వస్తుందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రత్యేక పరిస్థితుల్లో సమర్ధవంతంగా నిర్వహించేందుకు వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా వేగవంతంగా బియ్యం పంపిణీ జరగాలంటే బ్లూటూత్ కనెక్షన్ లింక్‌ను తాత్కాలికంగా తీసివేయాలన్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్‌రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. కాగా అంతకు ముందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కలిసి శ్రీశ్రీశ్రీ లక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆవుల సంజీవరెడ్డి, రాష్ట్ర కోశాధికారి, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పారుపల్లి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం మల్లికార్జున్‌గౌడ్, కందుల శంకర్, జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్య, రాష్ట్ర కార్యదర్శులు వైద్యుల సత్యనారాయణ, మొగిలిపాక రమేష్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేశం, జిల్లా కోశాధికారి ఎడ్ల దర్శన్‌రెడ్డిలతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులున్నారు.

# జీవాలకు ఉచితంగా ప్రభుత్వం నట్టల నివారణ మందులను పంపిణీ చేయాలి

*చౌటుప్పల్, మే 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జీవాల పెంపకం దారులకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. చౌటుప్లప్‌లో కొండె శ్రీశైలం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. జీవాల మంద వద్దనే ఉచింగా ప్రభుత్వం నట్టల నివారణ మందులను తాగించాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేసి పెంపకం దారులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో పెంపకం దారులను సంఘటితం చేసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బండారు నర్సింహా, జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహా, ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, కార్యదర్శి మద్దెపురం రాజు, చేగూరి నర్సింహాచారి, వెంకటేశం, చలమందరాజు, రాజేష్, జెనిగల



యాదయ్య, నెల్లికంటి జంగయ్య, దుర్గం అయిలయ్య, బాలెం శంకరయ్య, గజ్జి పాండు, బీమనబోయిన బాలరాజు, నారి బాలక్రిష్ణ, రామస్వామి, బద్దుల లింగయ్య తదితరులున్నారు.

## ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

*సంస్థాన్‌నారాయణపురం, మే 27 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా థీమ్ వన్ ఎర్త్ అనే నినాదంతోటి యోగా 2025 జూన్ 21న ఘనంగా వేడుకలను నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్ కవిత కోరారు. మంగళవారం నారాయణపురంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ వద్ద యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా వేడుకులకు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, యోగా ఇన్స్‌పెక్టర్లు సిలువేరు సైదులు, ఝాన్సీ, ఆశా వర్కర్లు సరిత తదితరులున్నారు.



## మాజీ సర్పంచులను అరెస్టు చేయడం అన్యాయం

*సంస్థాన్‌నారాయణపురం, మే 27 ప్రభాతవార్త*

ప్రజావాణి కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని సర్పంచుల ఫోరంన రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య ఆరోపించారు. మంగళవారం ప్రజావాణికి వెళ్తున్న మాజీ సర్పంచులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల కాలంలో ముందస్తుగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేసిన తమకు బిల్లులు చెల్లించకుండా అరెస్టు చేయడం సరికాదన్నారు.






## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

*చౌటుప్పల్, మే 27 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇక నుంచి ప్రతి అమవాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ టూరిజం కార్పోరేసన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. పట్టణంలో తొలి సారి అమవాస్య రోజు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం మహా గొప్పదన్నారు. అన్నదానం చేయడం కోసం ముందుకు వచ్చిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచికంటి భాస్కర్‌గుప్తా, సోమారం సత్తయ్యగుప్తా, కాంశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, పాలడుగు వెంకన్నగుప్తా, నాంపల్లి శ్రీనివాస్, దాచెపల్లి శ్రీనివాస్‌గుప్తా, తడకమళ్ల శ్రీనివాస్, దాచెపల్లి రాజు, విజయ్, కాంశెట్టి ప్రభాకర్, గజ్జల భాస్కర్, గోరంటి నర్సింహారాజు, మంచికంటి రమేష్, చెరుకు అశోక్, గట్టు రఘురాములు, ఇమ్మడి ఈశ్వర్‌గుప్తా తదితరులున్నారు.

## ఘనంగా నెహ్రూ వర్ధంతి వేడుకలు

*చౌటుప్పల్, మే 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని రాజీవ్ స్మారక భవన్‌లో పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వినర్సింహాగౌడ్, ఎండి.ఖయ్యూం, నల్ల నర్సింహా, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశం, ఉండాటి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ చాంద్‌పాషా తదితరులున్నారు.

## సంపూర్ణ అవగాహణతో రైతులు వ్యవసాయం చేయాలి

*సంస్థాన్‌నారాయణపురం, మే 27 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామంలోని రైతు వేధిక వద్ద ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కు చెందిన శాస్త్రవేత్తలు రైతు ముంగిటిల్లో శాస్త్రవేత్తలు ప్రొగ్రాంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥పి..స్పందన భట్ మాట్లాడుతూ తక్కువ యూరియా వినియోగం, సాగు ఖర్చుల తగ్గించుకోవడం, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడటం, విత్తనాలు కొనుగోలు చేసిన సమయంలో రశీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎఓ కె.వర్షిత, విస్తరణ అధికారులు బి.శివకుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ ముత్యాల అంజయ్య తదితరులున్నారు.



# ఘనంగా తిరంగా యాత్ర

మిర్యాలగూడ. మే 27 ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూర్ విజయవంతాన్ని పురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగా యాత్ర విజయవంతం అయింది. పట్టణం లోని హనుమన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి రౌండ్ వరకు జరిగిన యాత్ర లో జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత జవాన్ల త్యాగాలకు, ధైర్య సాహసాలకు ప్రతికగా చేపట్టిన తిరంగాయాత్ర స్పూర్తితో ప్రజలంతా ఉగ్రవాదులను ఎదురించాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం ఎక్కడ ఏరూపంలో ఉన్నా దాన్ని అంతం చేయడమే లక్ష ్యం గా పని చేస్తున్న భారత ప్రధాని నరేంద్రమోడీ కి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమం లో రష్యన్ డాక్టర్ త్రిమూర్ లియోనోవ్, నాయకులు సాధినేని శ్రీనివాసరావు, సత్యప్రసాద్,



పురుషోత్తం రెడ్డి, బంటు సైదులు, నాగిరెడ్డి, ఎడ్ల రమేష్, చిల్లంచర్ల అభి, పులి విద్యాసాగర్, బంటు గిరి, పెద్దబోయిన వెంకటరమణ మండల పార్టీ అవుతా రవి, వెంకటరమణ, రాజిరెడ్డి, సోములు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

వలిగొండ మే 27 ప్రభాతవార్త

:ఉపాధి హామీ చట్టరక్షణకై కూలీల సమస్యల సాధనకై డిమాండ్ చేస్తూ ఈ నెల 30న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలలోని పులిగిల్ల, కేర్చిపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశంలో జరిగిన కూలీల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేదలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య పోరాటం తోపాటు వామపక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి వందరోజుల పని గ్యారంటీ కోసం తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా నిధులను క్రమక్రమంగా తగ్గిస్తూ ఎత్తివేయాలని కుట్ర చేస్తుందన్నారు, గత సంవత్సరం 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా 90 వేల కోట్లు ఖర్చు చేసిన పాలకులు ఈ సంవత్సరం 86 వేల కోట్ల రూపాయలకు తగ్గించిందన్నారు. దీంతో కూలీల జాబ్ కార్డులు, పని దినాలు పెద్ద ఎత్తున తగ్గించడం జరుగుతుందన్నారు. పథకం ప్రారంభంలో 2005 సంవత్సరంలో కూలీలందరికీ పనిముట్లు గడ్డపార, పార, తట్ట, గొడ్డలి లాంటివి ఇస్తామని చెప్పి కేవలం కొద్ది మంది కూలీలకు ఇచ్చి గత పది సంవత్సరాలుగా కూలీలకు పనిముట్లు ఇవ్వడం లేదని అన్నారు. పనిచేసే చోట టెంటు, మంచినీళ్లు ఏర్పాటు చేయడం లేదని వారం వారం రావలసిన కూలీ డబ్బులు 5,6 వారాలుగా పెండింగ్ లోనే ఉంటున్నాయని దీంతో కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 307 రూపాయలు ఎవరికి అందని



పరిస్థితిలో ఏర్పడ్డాయని కేవలం 150 నుండి 200 కు మించడం లేదని, కొలతలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పే స్లిప్పులు ఇవ్వకపోవడంతో కూలీలు తమకు ఎంత కూలి చెల్లిస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యల పరిష్కారం కోసం దిగి వచ్చే విధంగా ఈనెల 30 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, కెవిపిఎస్ మండల అధ్యక్షులు వేముల అమరేందర్, రైతు సంఘం మండల నాయకులు కొమ్మిడి సత్తిరెడ్డి, కూలీలు చిన్నం అంజమ్మ, అలివేలు, పద్మమ్మ, నరసింహ, అండాలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# చేనేత సంక్షేమ పథకాలు ప్రతి కార్మికునికి అందించాలి

ఆత్మకూరు(ఎం) మే 27 ప్రభాతవార్త:

చేనేత సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలని, నూలుపై సబ్సిడీ (చేనేత భరోసా) వెంటనే అమలు చెయ్యాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో చేనేత కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూలు రంగుల ధరలు పెరిగి, నేసిన బట్టలు అమ్మకాలు లేక, చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామని, నేసిన బట్టలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చిన ప్రభుత్వం, గత చేనేత సంక్షేమ పథకాలను నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న బీమాగా పేర్లు మార్చిన, అమలు చేయడంలో నిరక్ష ్యల్లి చేస్తుందని విమర్శించ్చారు. నేసిన బట్టలను ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలని, మగ్గం నేస్తున్న కార్మికునితో పాటు ఇద్దరు అనుబంధ కార్మికులకు కూడ నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం వర్తింప చెయ్యాలని కోరారు. నేతన్న భరోసా (నూలుపై



సబ్సిడీ) నేరుగా కార్మికుల ఖాతల్లో జమ చేసే విధంగా వెంటనే ప్రారంభించాలని, ఎలాటి షరతులు లేకుండా చేనేత బీమా, ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫి వెంటనే అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు చింతకింది సోమరాజు, కూరపాటి బిక్షపతి, అరుణ, కూరపాటి నాగేష్ తదితరులు శ్రీరాములు, సుధగాని క్రిష్ణ మూర్తి, పల్సం సత్యం, కూరపాటి బిక్షం, సుధగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత:

ఆత్మకూరు (ఎం) మే 27 ప్రభాతవార్త:

మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన వంగాల యాదగిరి గౌడ్ అకస్మాత్తుగా గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ దొండ కమలమ్మ పురుషోత్తం రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు, కూరెళ్ళ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించి వారి కుటుంబానికి ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో రూ.10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొక్క వెంకట్ రెడ్డి, మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, బీఆరెస్వి గ్రామ శాఖ అధ్యక్షులు బాకి శ్రీధర్, మారుపాక శేఖర్, పల్సం



# నారాయణరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట, మే27 ప్రభాతవార్త

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు ఎడ్ల కృష్ణారెడ్డి తండ్రి నారాయణరెడ్డి మృతి చెందిగా సమాచారం తెలుసుకున్న నకిరెకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మంగళవారం వెల్లంకి గ్రామంలోని వారి ఇంటి వద్దకు వెళ్లి నారాయణరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అండగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోశపోయిన మల్లేశం, జిల్లా నాయకులు బద్దుల రమేష్ మండల పరిషత్ మాజీ ఆప్షన్ సభ్యులు ఎండి ఆమేర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం ,కార్యదర్శి పిట్టా మహేందర్ రెడ్డి ,నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి ,ఎడ్ల మల్లారెడ్డి ,ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి ,ఎడ్ల శ్రీధర్ రెడ్డి ,పాశం సతీష్ రెడ్డి, పర్ని కృష్ణారెడ్డి ,జింకల అశోక్ ,ఠాకూర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన గోపీనాయక్

బీబీనగర్, మే 27 ప్రభాతవార్త:



మండలంలోని రాముని గుండ్ల తండా గ్రామ పరిధిలోగల గన్నే గాని తండాకు చెందిన ధరావత్ గుజ్జమ్మ ఇటీవల మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల నాయకులు గోపీనాయక్ మృతురాలి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గోపి నాయక్ ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబాన్ని ఓదార్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

బీబీనగర్, మే 27 ప్రభాతవార్త



:మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని, నర్సరీ పర్యవేక్షణ, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కే. శోభారాణి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా పలు సూచనలను అందజేశారు. రాబోయే వర్షాకాలం దృష్ట నిల్వగల ధాన్యాన్ని వాహనాలలో భర్తీ చేసి త్వరగా పంపించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచనలను సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు హరి శివకుమార్, ఏఈ గీత, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

భువనగిరి రూరల్ మే 27 ప్రభాతవార్త

:భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో బిజెపి కార్యకర్త బత్తిని సాయి పవన్ గౌడ్ మృతి చెందడంతో మంగళవారం బిజెపి మండల నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చీర్కా సురేష్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, జిల్లా నాయకులు క్యాసాని శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు మట్ట ఆంజనేయులు, కిసాన్ మోర్చా నాయకులు పడమటి మాణిక్యం రెడ్డి, మండల నాయకులు గోరికంటి గణేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బతి ఉప్పలయ్య, సీనియర్ నాయకులు గొర్ల జంగయ్య, అలుగునూరి రమేష్, ఎల్లంల రమేష్, నాగు క్రాంతి కుమార్, ఎల్లంల వెంకటేష్, ఎల్లంల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ధాన్యం కాంటా వేసిన బస్తాలను మిల్లులకి వేగవంతంగా తరలించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా తేజస్ నంద్ లాల్ పవార్ జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం లోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని అలాగే తిమ్మాపురం 1 ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లారీలను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రాలకి పంపుతామని నేటి సాయంత్రం లోపు కాంటా వేసిన బస్తాలను మిల్లులకి తరలించాలని సూచించారు. అకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలని తెలిపారు. ఆయా కేంద్రాలలో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. జాజి రెడ్డిగూడెం మండల కేంద్రం ఐకెపి నుండి 8000 క్వింటాలు, తిమ్మాపురం 1 నుండి 16950 క్వింటాలు ధాన్యం మిల్లులకి ఎగుమతి చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై కార్పొరేషన్ డియం ప్రసాద్, తహసీల్దార్ యాదగిరి, ఎంపిడిఒ గోపి, సంఘం సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కాలువ పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందించాలి

భువనగిరి రూరల్ మే 27 ప్రభాతవార్త



: భువనగిరి మండల పరిధిలోని బస్వాపూర్ ప్రాజెక్టు ఎడమ కాలువ నిర్మాణం పనులను మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు వీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బై పాస్ వద్ద జరుగుతున్న కాలువ పనులను రెండు నెలలో పూర్తి చేసి దిగువ గ్రామంలకు నీరు అందిస్తామని స్థానిక శాసనసభ్యులు హామీ ఇచ్చినప్పటికీ మూడు నెలలు గడుస్తున్నా పనులు పూర్తి కాలేదని అన్నారు. పనులు నత్తనడకన కొనసాగుతుండడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాలువను త్వరితగతిన పూర్తి చేసి దిగువ గ్రామంల రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల బీజేపీ భువనగిరి మండల శాఖ ఆధ్వర్యంలో భారి ఎత్తున ఆందోళన లు చేస్తాం అనీ ఎచరించరు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, జిల్లా నాయకులు క్యాసాని శ్రీనివాస్ యాదవ్, బబ్బురి శంకర్ గౌడ్, నాయకులు భువనగిరి సిద్దు గౌడ్, తోటకూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా పేరు తెచ్చుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**

భువనగిరి ,మే 27 ప్రభాతవార్త :

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ పర్యవేక్షకులు జగన్ మోహన ప్రసాద్ ఆధ్వర్యంలో 30 మంది జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగికి ఉండవలసిన లక్షణాలపై రెవెన్యూ విశ్రాంత ఉద్యోగి సురేష్ తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ ఉద్యోగి విధి విధానాలను తెలియజేసారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10.30 గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు విధులు నిర్వర్తించాల్సి ఉన్నా 24 గంటలపాటు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నట్లేనని, పనుల విషయంలో నావల్ల కాదు, లేదు, నేను చేయలేను వంటివి మరచిపోవాలన్నారు. నిత్య విద్యార్థిగా ప్రతిదీ తెలుసుకుంటునే, తోటి వారికి కూడా తెలియజేస్తూ పరిణితి సాధించాలని, ఉన్నతాధికారుల మన్ననలు పొందాలన్నారు. రెవెన్యూ అధికారిగా ముద్ర పడాలంటే రెవెన్యూ లోని సెక్షన్స్ అన్ని తెలుసుకొని ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ పి.ఆర్.రిజిస్టర్ నిర్వహించాలని ,తద్వారా ప్రతి ఫైల్ పై పట్టు సాధించగలుగుతారన్నారు. ప్రభుత్వ ఉద్యోగి హుందాగా ఉంటూ వ్యతిరేక భావనలు విడనాడుతూ, పాజిటివ్ దృక్పథం పెంపొందించు కోవాలన్నారు. రెవెన్యూ యాక్టులపై పూర్తి అవగాహన పొందాలని, తెలియని విషయాలు అడిగి తెలుసుకోవాలని, పొరపాట్లు చేయరాదన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఆరోగ్యదాయకం లాభదాయకం

**ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఆరోగ్యదాయకం, లాభదాయకం**

**..జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

వలిగొండ మే 27 ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు ఆరోగ్యదాయకం, లాభదాయకమని, పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం దగ్గరనుండి కాన్పు చేసి తల్లి బిడ్డకు సరిపడా మందులు ఇచ్చి, వ్యాక్సిన్ ఇచ్చి తల్లి బిడ్డని సురక్షి తంగా 102 వాహనంలో ఇంటికి చేర్చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండలంలోని సుంకిశాల గ్రామం లో గర్భిణీ మంగ భవాని ఇంటిని సందర్శించి ఆమె ఆరోగ్యం ఎలా ఉందని, సమయానికి భోజనం చేస్తున్నావా అని, సమయానికి మందులు వేసుకుంటున్నావా అని అడిగి ఈ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలమ్మ అని సూచించారు. నీవు మంచి ఆహారం తీసుకుంటే పుట్టే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందని, ఇలాంటి సమయంలో ఎలాంటి టెన్షన్ తీసుకోకుండా ప్రశాంతంగా ఉండాలని తగు సూచనలు చేసి న్యూట్రిషన్ కిట్ ని ఆమెకు అందజేశారు. ఇకనుంచి ప్రతి నెలలో ఒకరోజు జిల్లా వ్యాప్తంగా అమ్మకు భరోసా కల్పించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడడం ద్వారా డబ్బులు ఖర్చు కాకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కాకుండా తల్లి బిడ్డల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, సాధారణ కాన్పులు అయ్యేలా గర్భిణీలకు అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తరచూ గర్భిణీ స్త్రీల ఇండ్లకు వెళ్లి అవగాహన కల్పించాలని ఆదేశించారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది తరచూ గ్రామాలలో గర్భిణీలకు బాలింతలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచించాలని, కాన్పు తర్వాత గంటలోపు ఇవ్వాల్సిన ముర్రుపాల ప్రాముఖ్యత గురించి గర్భిణీలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండుగగా లక్షపుష్పార్చన

**వేలమంది భక్తులతో అమావాస్య జాతర**

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 27



తెలంగాణ శ్రీశైలంగా భాసిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా క్షేత్ర వైశిష్ట్యమైన అమావాస్య జాతర, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య సందర్భంగా వేలాది మంది భక్తులు తమ శారీరిక, మానసిక రుగ్మతల నివారణకు, మొక్కులు తీర్చుకోడానికి క్షేత్రానికి తరలి వస్తూ ఉంటారు. ఇక్క స్వామి సన్నిధిలో చిద్రచేయడం, అమావాస్య రోజు దర్శనం, అర్చన, అభిషేకములు వారికి కోరిన కోరికలు తీర్చడానికి మార్గాలుగా భక్తులు భావిస్తూ ఉంటారు. మంగళవారం అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యే పూజార్చనలు, అభిషేకములు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంకాలం స్వామి వారి మహామండపంలో స్వామి అమ్మవార్ల విగ్రహాల వద్ద ఆలయ ప్రధానార్చకులు, అర్చక బృందం, అధికారుల ఆధ్వర్యంలో ఎంతో ప్రత్యేక మైన లక్ష పుష్పార్చన వేదమంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. భక్తి పారవశ్యంతో భక్తులు హరనామస్మరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్. నవీన్ కుమార్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, అర్చక బృందం, భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

చింతపల్లి,27మే.(ప్రభాతవార్త):

ప్రభుత్వం గ్రామ పంచాయతీలో బకాయిలో ఉన్నపాత బిల్లులను చెల్లించాలని బిఆర్ఎస్పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైద్రాబాద్కు తరలి వెళ్లకుండా మంగళవారం పోలీసులు బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయినవారిలో నాయకులు వందనపు ఆంజనేయులు, ఎర్ర వెంకటయ్య, దాచేపల్లి మధు, మోసని పెద్దయ్య, ఎండి ఖలీద్, తదితరులు ఉన్నారు.



## మానవత్వం చాటుకున్న దేవసాని సూరజ్ రెడ్డి

పెద్దవూర మే 27 ప్రభాతవార్త



మండల పరిధిలోని పులిచెర్ల గ్రామంలో కామిశెట్టి సాలమ్మ అనే మహిళా వృద్ధురాలు మంచానికే పరిమితమైన విషయాన్ని తెలుసుకున్న సాధన యువజన దేవసాని సూరజ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ఆ మహిళ వృద్ధురాలకు ఒక నెల రోజులకు సరిపడు సరుకులు వితరణ చేయడం జరిగింది. చిన్న వయసులోనే మానవత్వం చాటుకున్న దేవసాని సూరజ్ రెడ్డి సాధన యువజన సంఘం తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాధన యోజన సభ్యులు బుడిగపాక సత్యనారాయణ, బొడ్డుపల్లి చిరంజీవి, దేవన బోయిన కొండలు, ఖమ్మంపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

చింతపల్లి,27మే.(ప్రభాతవార్త):

ప్రభుత్వం గ్రామ పంచాయతీలో బకాయిలో ఉన్నపాత బిల్లులను చెల్లించాలని బిఆర్ఎస్పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైద్రాబాద్కు తరలి వెళ్లకుండా మంగళవారం పోలీసులు బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయినవారిలో నాయకులు వందనపు ఆంజనేయులు, ఎర్ర వెంకటయ్య, దాచేపల్లి మధు, మోసని పెద్దయ్య, ఎండి ఖలీద్, తదితరులు ఉన్నారు.

## ఏడాదిన్నరకు తల్లాడ ఎస్సై బదిలీ

*తల్లాడ, మే 27, ప్రభాతవార్త*



తల్లాడ ఎస్సై ఖమ్మం త్రిటౌన్‌కు బదిలీ కాగా, ఖమ్మం సిసిఎస్‌లో పనిచేస్తున్న ఎన్. వెంకట కృష్ణ తల్లాడ ఎస్సైగా రానున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది మంది ఎస్సైలను సిపి బదిలీ చేశారు. ఎన్నికల ముందు కొండలరావు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి, 16 నెలల పాటు పనిచేశారు. రాజకీయంగా చైతన్యవంతమైన తల్లాడ మండలంలో ఎస్సై కఠినంగా పనిచేశారంటే దాని కంటే అందరిని సంతృప్తి పరిచారని చెప్పవచ్చు. గత రెండు నెలల నుండే ఎస్సై బదిలీ అవుతుందని వదంతులు రాగా, ఎట్టకేలకు ఎస్సై బదిలీ అయ్యారు. అయితే ఎస్సై ఐపిసి సెక్షన్లకు కేంద్రం వీడ్కోలు పలికి, బీఎల్ఎస్ చట్టాలను అమలుచేయగా వాటిపై జిల్లా వ్యాప్తంగా సిబ్బందికి శిక్షణ ఇవ్వడంలో సఫలీకృతులయ్యారు. ఈ మేరకు జిల్లా సిపి సునీల్‌దత్ ఎస్సైను బీఎల్ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ఇటీవల వైరాలో జరిగిన వృద్ధ మహిళ కేసును చేధించడంలో కూడా వైరా ఏసిపి, సీఐలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎస్సై కూడా సిపి క్యాష్ రివార్డు అందజేశారు..

## కానిస్టేబుల్ బాలాజీకు సన్మానం



*తల్లాడ, మే 27, ప్రభాతవార్త*

ఇటీవల జిల్లా వ్యాప్తంగా కానిస్టేబుళ్ళ బదిలీల్లో భాగంగా తల్లాడ కానిస్టేబుల్ బాలాజీ బదిలీ అయిన నేపథ్యంలో మంగళవారం ఉదయం బహుజనా సేవాసమితి అధ్యక్షులు నారపోగు ప్రసాద్, వైరా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి ఆధ్వర్యంలో సన్మానం జరగ్గా, లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో తల్లాడలోని వాలీబాల్ కోర్టు ప్రాంగణంలో క్రీడాకారులు బాలాజీను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఎనిమిదేళ్ళుగా తల్లాడ పోలీస్‌స్టేషన్ లో పనిచేస్తున్న తాను బదిలీ అయిన సందర్భంగా ఇంతగా అభిమానిస్తున్నందుకు మండలానికి ఋణపడి ఉంటానని భవిష్యత్తులో పదోన్నతి వస్తే తిరిగి తల్లాడకు వస్తానని అన్నారు.

## బిజెపి నాయకుల సన్మానం



తల్లాడ పోలీస్ స్టేషన్ నుండి ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి బదిలీపై వెళ్తున్న బాలాజీ నాయక్ కానిస్టేబుల్‌కు సన్మానం చేయటం జరిగింది.కానిస్టేబుల్ బాలాజీ నాయక్ ఎంతో హార్డ్ వర్కర్ ఎన్నో సందర్భాలలో ఎస్ఐ ,సిఐ ల చేతుల మీదుగా రివార్డు తీసుకోవడం కూడా జరిగింది ఇలాంటి వ్యక్తులను మనం గుర్తించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు బీజేపీ నాయకులు పేరిక కిరణ్ సంగీతం సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు

## రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 27*

ఈనెల 31న హైదరాబాదులోని జలవిహార్‌లో నిర్వహించనున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (హెచ్-143) రజతోత్సవ వాల్ పోస్టర్ ను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నార్కట్‌పల్లి లోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు.అనంతరం నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె(హెచ్-143) ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా నకిరేకల్ నియోజకవర్గ నూతన అధ్యక్షులు కొమ్ము గిరి, ప్రధాన కార్యదర్శి శిరస్సు రమేష్, గౌరవ సలహాదారులు వడ్లకొండ రామ సాయిలు, ఉపాధ్యక్షుడు దేగటి శీను,కార్యదర్శి గుండ్లపల్లి వెంకన్న ,కొల్లు నరేష్,కారంపూరి మధు,రహీమ్,చెన్నోజు చంద్రశేఖర్,రంగనాద్,శంకర్ పాల్గొన్నారు.

## మహానాడుకు తరలిన పసుపు దళం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 27*

కడపలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి నకిరేకల్ నియోజకవర్గ నాయకులు రుద్రవరం యాదగిరి ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి నాయకులు ఆనందోత్సాహాలతో తరలి వెళ్ళారు.చంద్రబాబు నాయుడు అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావడం ఎంతో సంతోషకరంగా ఉందని, విజన్ ఉన్న నాయకులు చంద్రబాబునాయుడు అని యాదగిరి అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం (సివిల్) సూర్యనారాయణ సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, మే27 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం ఏరియా అధికారుల ఆధ్వర్యంలో జీఎం(సివిల్) టి. సూర్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈనెల చివరిన జీఎం(సివిల్) టి. సూర్యనారాయణ పదవివిరమణ పొందుతున్న సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యామ్‌సుందర్,ఏజీఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, ఏజీఎం(ఐఈడీ) కె. వెంకట్రావు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసాచారి, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, ఏరియా అధికారులు దయాకర్, సూర్యనారాయణ, పాత్రుడు, బాబుల్‌రాజ్, సురేష్, ప్రవీన్, సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మే27 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరి మేకల ఈశ్వర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా కేపీయూజీ మైన్స్‌లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం పూర్తి నిర్లక్ష్య దోరణి అవలంభిస్తున్నారు. ఇక్కడ పనిచేసే కార్మికులకు కనీస గమ్ షూస్ కూడా ఇవ్వడంలేదన్నారు.పీకేఓసీ-4లో కన్వెయిన్స్ సమస్య ఉందన్నారు. ఏరియాలో మ్యాన్‌పవర్ తగ్గిపోవడం పోవడం వల్ల కార్మికులపై పని భారం పెరిగిందన్నారు. పై స్థాయి అధికారులు చెప్పే విషయాలకు మైన్ స్థాయి అధికారులు వ్యవహరించే తీరు పూర్తి భిన్నంగా ఉందన్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీలో దొంగల బెడద ఎక్కువైందన్నారు. ఇటీవల దొంగలు పనర చోరీకు పాల్పడి కార్మికులు కష్టపడి సంపాదించుకున్న నగదు, బంగారం, వెండి, ఇతర వస్తువులు దోచుకుకెళారని, ఇప్పటికైనా యాజమాన్య కాలనీల్లో గస్తీ పెంచాలని కోరారు.

## వరికి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 27*

వానకాలం సాగుకు సమాయత్తం కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మంగళవారం మండలంలోని పోతినేని పల్లి గ్రామంలో రైతులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం పంటకు సరిపడా ఎరువులు మరియు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా వరికి ప్రత్యామ్నాయంగా వరికంటే లాభదాయకమైన కూరగాయలు, ఉద్యాన పంటలు, ఈమధ్య ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్న పామాయిల్ సాగు చేయవలసిందిగా కోరారు. దీని ద్వారా రైతులు అధిక లాభం పొందడమే కాకుండా భూగర్భ జల వనరులను కాపాడిన వారు అవుతారని అవగాహన కల్పించారు. పత్తి పంటకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ మద్దతు ధర కల్పిస్తున్న కంది పంటను సాగు చేయవలసిందిగా కోరారు.సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు 500 బోనస్ ప్రోత్సాహకంగా ఇస్తున్నందున, వరి పండించాలి అనుకున్న రైతులు సన్నధాన్యాన్ని సాగు చేసి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి ,పోతినేనిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గం ప్రమాణ స్వీకారం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 27*

చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ,మార్కెట్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం బుధవారం జరుగనున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం విచ్చేయుచున్నారని కార్యక్రమ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.నార్కట్‌పల్లికి చెందిన ఐత రాజు యాదయ్య మార్కెట్ వైస్ చైర్మన్‌గా,డైరెక్టర్లుగా దార యాదయ్య, బింగి కొండయ్య ,తోడుసు వీరయ్య, నీరుడు రాంరెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయుచున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు,నార్కట్ పల్లి మండల అన్ని గ్రామశాఖ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ఎన్ఎస్ యుఐ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని విజయవంతం చేయాలని,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పిలుపునిచ్చారు.

## అనంత పట్టాభిరామాలమంలో సుదర్శన హోమం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 27*

మంగళవారం వైశాఖ మాసం చివరి రోజు అమవాస్య సందర్భంగా మండలంలోని మాంద్ర కక్కిరేణి శివారులో నెలవై ఉన్న అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభి సీతారామాలయంలో ఘనంగా దివ్య సుదర్శన హోమం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉండ్రలింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు ,ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, గ్రామ పౌరోహితులు నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమంలో పట్టాభి సీతారామచంద్రస్వామికి పంచామృత అభిషేకాలు, నూతన పట్టు వస్త్రాలు, శ్రీ ఆంజనేయస్వామి పంచామృత అభిషేకం, సిందూర లేపనం ,అర్చనలు ,సుదర్శన హోమం తరువాత తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ అర్చకులు గట్టోజు విక్రమాదిత్య ,మూసోజు నవీన్ శర్మ ,కొత్తపేట నరసింహాచార్యులు, దేవరకొండ నరహరి నవనీత ,దేవరకొండ ఆంజనేయులు జయలక్ష్మి, వెంకటేశ్వర్లు ,సతీష్ ఉమ ,మహేష్ లక్ష్మమ్మ దంపతులు ప్రజ్ఞాపురం సత్యయ్య ,యాట వెంకన్న ,మల్లెబోయిన లింగ స్వామి, యాదయ్య, భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.